**విలేకరులు కావలెను**

**మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల   సోమవారం 2 డిసెంబర్ 2024   పేజీలు : 7 వేల : 5.00


## రైతు భరోసా అమలుపై
# రేవంత్ కీలక ప్రకటన..!!



**మన వార్త** ముఖ్యమంత్రి రేవంత్ కీలక ప్రకటన చేసారు. తెలంగాణలో రైతులు నిరీక్షిస్తున్న రైతు భరోసా అమలు పైన సీఎం రేవంత్ స్పష్టత ఇచ్చారు. ఎప్పుడు అమలు చేసేదీ వెల్లడించారు.అదే విధంగా సన్నాలు పండించే రైతులకు బోనస్ చెల్లిస్తామని హామీ ఇచ్చారు. రెండు లక్షల వరకు రైతులు అందరికీ రుణమాఫీ చేసామని రేవంత్ స్పష్టం చేసారు. రైతులకు ఇచ్చిన ప్రతీ హామీ అమలు చేస్తామని..ఎవరు వచ్చి ఏం చెప్పినా నమ్మవద్దని కోరారు. ఉచిత విద్యుత్ ఇస్తామని చెప్పి చేసి చూపించామని రేవంత్ గుర్తు చేసారు. ముఖ్యమంత్రి రేవంత్ రైతులకు రైతు భరోసా అమలు పై స్పష్టత ఇచ్చారు. ఏడాది పాలన పైన సంతృప్తి ఉందని రేవంత్ వెల్లడించారు. రైతు భరోసా పైన ఇప్పటికే డిప్యూటీ సీఎం భట్టి ఆధ్వర్యంలో మంత్రివర్గ ఉప సంఘం నియమించిన విషయాన్ని గుర్తు చేసారు. భట్టి కమిటీ ఇచ్చే నివేదికను ఈ నెలలో జరిగే అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశ పెట్టి చర్చిస్తామని చెప్పారు. రైతు భరోసా అమలు పైన సభలో అందరి అభిప్రాయాలు తీసుకుంటామన్నారు. ఇప్పటి వరకు రైతు భరోసా ఎంత మేర అమలు చేస్తారు.. ఎన్ని ఎకరాలకు పరిమితం చేయాలనేది చర్చ జరుగుతోంది. సాగు చేసే రైతులకు ఇవ్వాలనే చర్చ వినిపిస్తోంది. దీంతో, రైతు భరోసా అమలు పైన సబ్ కమిటీ వేసినట్లు సీఎం వెల్లడించారు.శాసనసభలో చర్చ తరువాత అమలు పైన నిర్ణయం తీసుకుంటామని రేవంత్ స్పష్టం చేసారు. సంక్రాంతి తరువాత రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ చేస్తామని రేవంత్ ప్రకటించారు. రైతుభరోసా కు అడ్డు పడేందుకు అనేక మంది వస్తారని పరోక్షంగా ప్రతిపక్షాల పై విమర్శలు చేసారు. ఇక.. రైతులకు వరి సన్నాలు పండిస్తే బోనస్ చెల్లిస్తామని రేవంత్ స్పష్టం చేసారు. రైతులు పండించే సన్నాలను తెలంగాణలోని హాస్టల్స్ కే వినియోగిస్తామని వెల్లడించారు. తాము ప్రకటించిన విధంగా నిర్దిష్ట సమయంలో రెండు లక్షల వరకు రుణాలు తీసుకున్న 25 లక్షల మంది రైతులకు రుణ మాఫీ అమలు చేసామని...ఎవరికైనా మానవ తప్పిదంతో అమలు కాకుంటే వారికి అమలు చేస్తామని రేవంత్ హామీ ఇచ్చారు.

## కబ్జా చేయడంలో ధనవంతులే ఎక్కువ...




**మన వార్త** ప్రభుత్వ స్థలాల ఆక్రమణలు, కబ్జా చేయడంలో ధనవంతులు, సంపన్నులే ఎక్కువ మొత్తంలో కనిపిస్తున్నారని, అన్ని రాజకీయ పార్టీల వారూ ఆక్రమణల్లో ఉన్నారని హైడ్రా కమిషనర్ ఐజీ ఏవీ రంగనాథ్ తెలిపారు. ఆక్రమణలకు పాల్పడితే ఏ ఒక్కరినీ వదలబోమని హెచ్చరించారు. జూబ్లీహిల్స్ లోని లోటస్ పాండ్లో ఏకంగా ఎకరం స్థలం కబ్జా చేయడానికి ఓ వ్యక్తి ప్రయత్నించగా హైడ్రా అడ్డుకుందని చెప్పారు. జాతీయ బయోడైవర్సిటీ అథారిటీ, ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఫర్ లోకల్ ఎన్విరాన్మెంటల్ ఇనిషియేటివ్ ఆధ్వర్యంలో శనివారం 'అర్బన్ బయోడైవర్సిటీ' అనే అంశంపై జాతీయ సదస్సు నిర్వహించారు. హైదరాబాద్ బేగంపేట్ తాజ్ వివంతా హౌటల్లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ హైడ్రా యాక్షన్లోకి వచ్చాక చెరువుల ఎఫ్టీఎల్, బఫర్ జోన్ల అంశాన్ని అందరూ చర్చించుకుంటున్నారని గుర్తు చేశారు.వారు కొంటున్న ఇల్లు, లేదా స్థలం చెరువులో ఉందా, ప్రభుత్వ స్థలమా అన్ని విధాలా సరైనదేనా అనే విషయాలను తెలుసుకుంటు న్నారన్నారు. శిఖం భూమిలో ఎలాంటి నిర్మాణాలూ చేపట్టొద్దని ప్రజల్లో అవగాహన పెరిగిందన్నారు. నగరంలో 61 శాతం చెరువులు కబ్జాకు గురయ్యాయని, మనం పటిష్ట చర్యలు చేపట్టకపోతే, ఉన్న 39 శాతం చెరువులు కూడా వచ్చే 15 ఏండ్లలో కనుమరుగయ్యే ప్రమాదం ఉందని హైడ్రా కమిషనర్ ఐజీ ఏవీ రంగనాథ్ ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్ఆర్ఎస్ఏ, సర్వే ఆఫ్ ఇండియా, సర్వే ఆఫ్ తెలంగాణ, ఇరిగేషన్, జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ తదితర ప్రభుత్వ విభాగాలన్నింటి సహకారంతో చెరువుల లెక్కతోపాటు, వాటి విస్తీర్ణం ఎంత ఉందో తేల్చుతామన్నారు.పార్కులకోసం కేటాయించిన స్థలాలు, రహదారులు.. ఇలా అన్ని విషయాలపై పూర్తి సమాచారంతో డేటా తయారు చేస్తున్నామని చెప్పారు. విద్యార్థులు కూడా ఎంతో అవగాహనతో హైడ్రాకు మద్దతు పలుకుతున్నారని తెలిపారు. అసలు చెరువు ఎలా ఉంటుంది, చెరువుతో పర్యావరణం ఎలా మెరుగుపడుద్ది అనేది చేసి చూపెడతామన్నారు.సమస్త జీవకోటికి ప్రాణాధారమైన నీటి వనరులను పరిరక్షించి జీవవైవిధ్యాన్ని కాపాడేందుకు కృషి చేస్తామన్నారు. చెరువుల్లో మంచినీరు పుష్కలంగా ఉంచి,పరిసరాల్లో మొక్కలను నాటి, పర్యావరణాన్ని కాపాడతామని తెలిపారు. ప్రజావసరాల కోసం కేటాయించిన స్థలాలు, పార్కులు, రహదారులు, నాలాలు, ప్రభుత్వ స్థలాలు ఆక్రమణ కాకుండా చూడటం హైడ్రా ప్రధాన విధి అని తెలిపారు. దీనికి తోడు ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు, ప్రజల ప్రాణాలను పరిరక్షించడంతో పాటు ఆస్తినష్టం కాకుండా చూస్తామన్నారు. త్వరలోనే హైడ్రా పోలీసు స్టేషన్ను ఏర్పాటు చేసి ఫిర్యాదులను వెనువెంటనే పరిశీలించి చర్యలు తీసుకుంటామని చెప్పారు. చెరువులను పరిరక్షించడం, పునరుద్ధరించడం లో హైడ్రా చర్యలను నేషనల్ బయోడైవర్సిటీ అథారిటీ చైర్మెన్ సి.అచలేందర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

## అమెరికాలో చదివే తెలుగు విద్యార్థుల్లో టెన్షన్ టెన్షన్..!



**మన వార్త** అమెరికాలో చదువుతున్న తెలుగు విద్యార్థుల్లో టెన్షన్ వాతావరణం మొదలైంది. అమెరికా యూనివర్సిటీలు విదేశీ విద్యార్థులకు హెచ్చరిక చేశాయి.సెలవుల కోసం స్వదేశానికి వెళ్లినవారు వెంటనే వచ్చేయాలని విదేశి విద్యార్థులకు మెసేజ్‌లు పంపాయి. అధ్యక్ష ఎన్నికల్లో గెలిచిన డోనాల్డ్ ట్రంప్ ప్రమాణ స్వీకారం చేసే లోపు విద్యార్థులు తిరిగి రావాలని ఆదేశించాయి. ట్రంప్ ప్రమాణస్వీకారంలోపే అమెరికా వెళ్లేందుకు విద్యార్థులు టికెట్లు బుక్ చేసుకుంటున్నారు. వ్యాలిడ్ వీసా ఉన్నా కూడా రిస్క్ తీసుకోవడానికి తెలుగు స్టూడెంట్స్ ఇష్టపడటం లేదని తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే ఈ నెలలో ఇండియా, అమెరికా ఫ్లైట్స్ దాదాపు ఫుల్ అయ్యాయి. అయితే, గత 2016 లో చాలా మంది విదేశీ విద్యార్థులను ట్రంప్ వెనక్కి పంపించారు. దీంతో తెలుగు విద్యార్థుల్లో హడావుడి మొదలైంది.కాగా, 47 వ అమెరికా అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ జనవరి 20వ తేదీన ప్రమాణ స్వీకారం చేయనున్నారు. మొదటి రోజే కీలక నిర్ణయాలు తీసుకోకున్నట్లు టాక్ నడుస్తోంది. ఆర్థికం, ఇమ్మిగ్రేషన్ లాంటి అంశాలపై ఆయన సంతకం చేసే చాన్స్ ఉంది. ట్రంప్ ట్రావెల్ బ్యాన్ విధించే అవకాశాలు ఉన్నట్లు అనుమానిస్తున్నారు. కొత్త విదానాలు తీసుకువస్తే ట్రావెల్, వీసా ప్రాసెసింగ్‌లో సమస్యలు తలెత్తే అవకాశాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో విదేశీ విద్యార్థులు, స్టాఫ్‌కు అమెరికా వర్సిటీలు ఆదేశాలిచ్చాయి. అమెరికాలో 54 శాతం భారత్, చైనాకు చెందిన విద్యార్థులే ఎక్కువ ఉన్నట్లు నివేదికలు ఉన్నాయి. తాజాగా నివేదికల ప్రకారం అగ్రస్థానంలో భారత విద్యార్థులు ఉన్నట్లు యూస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్టేట్ డోర్స్ 2024 నివేదిక తెలిపింది.

## మనం గర్జిస్తే ఢిల్లీ ప్రధాని సీటు కదలాలి
## 'మాలల సింహ గర్జన'లో పాశ్వాన్




**మన వార్త** పరేడ్ గ్రౌండ్స్‌లో 'మాలల సింహ గర్జన' సభ గ్రాండ్ సక్సెస్ అయింది. ఈ సభకు తెలంగాణ, ఏపీ నలుమూలల నుంచి మాలలు వేల సంఖ్యలో తరలివచ్చారు.మాలల సింహ గర్జన' సభలో ఢిల్లీ నుంచి వచ్చిన పాశ్వాన్ మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు నిర్ణయంపై మాలలు ఉద్యమిస్తారని తేలిపోయిందని, పార్లమెంట్? లో మాలల గురించి చర్చ జరగాలని చెప్పారు. బహుజన దళితుల కోసం పోరాటం చేస్తున్నామని, తెలంగాణ, ఏపీలో కాదు ఢిల్లీలో చర్చ జరగాలని ఆయన ఆకాంక్షించారు. ఢిల్లీ వరకు మాలల పోరాటం చేరితే మోదీ కుర్చీ కదలాలని పాశ్వాన్ నినదించారు. పరేడ్ మైదానం కాదని, పరేడ్ గ్రౌండ్స్ సరిపోక రోడ్డుపై మాలలు నిల్చొని సభను సక్సెస్ చేశారని హర్షం వ్యక్తం చేశారు.మాలలు ఏకం కావడంతో మైదానం సరిపోలేదని, దేశంలోనే ఇంత మంది మాలలు ఒకే చోట చేరడం ఇదే మొదటి సారి అని ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేశారు. సికింద్రాబాద్ మైదానానికి తరలి వచ్చినట్టే ఢిల్లీకి రావాలని, తాము అండగా ఉంటామని పాశ్వాన్ చెప్పారు. మాలల హక్కులను కాలరాసేలా సుప్రీంకోర్టు తీర్పు వచ్చిందని, సుప్రీం కోర్టు తీర్పునకు వ్యతిరేకంగానే మాలల పోరాటం అని పాశ్వాన్ స్పష్టం చేశారు. మాలలు ఆత్మ బలిదానం కోసం అయినా సిద్ధంగా ఉండే వ్యక్తులని గుర్తుచేశారు. మాలల సంఖ్య ఎంత ఉందో ముందు తేల్చండని, మనం గర్జిస్తే ఢిల్లీలో ప్రధాని సీటు కదలాలని పాశ్వాన్ చేసిన వ్యాఖ్యలు సభకు హాజరైన మాలల్లో జోష్ నింపాయి.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## శ్రీవారి భక్తులకు బిగ్ అలర్ట్

మెట్ల మార్గంను మూసివేసిన టీటీడీ అధికారులు..!



**మన వార్త** ప్రస్తుతం దేశంలో చలిపులి తన పంజా విసురుతుందని చెప్పుకొవచ్చు. ఈ క్రమంలో బంగాళ ఖాతంలో ఏర్పడిన ఫెయింజల్ తుపాను కూడా వాతావరణం మార్పులకు కారణమౌతుంది.దీని ప్రభావం వల్ల పలు చోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు కూడా కురుస్తున్నాయి ఏపీలోని పలు ప్రాంతాలలో కుండపోతగా వర్షం కురుస్తుంది. అయితే.. తిరుమలలో కూడా ఈ తుపాను ప్రభావం వల్ల వర్షం కురుస్తుంది. దీంతో తిరుమల ఘాట్ రోడ్డులో భారీగా కొండ చరియలు విరిగిపడినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో అధికారులు అప్రమత్తమై.. సహాయక చర్యల్ని ముమ్మరం చేశారు.అదే విధంగా శ్రీవారి దర్శనంకు వచ్చే భక్తులకు కూడా కీలక అలర్ట్ ను జారీ చేశారు. చలితీవ్రత, వర్షం నేపథ్యంలో తగు జాగ్రత్తలతో స్వామి వారి దర్శనం కోసం రావాలని చెప్పినట్లు సమాచారం. అదే విధంగా.. తిరుమల ఒక్కొసారిగా మంచు దుప్పటి కప్పినట్లుగా మారిపోయిందంట. దీంతో ప్రయాణికులు సైతం తీవ్ర ఇబ్బందుల్ని ఎదుర్కొంటున్నారంట. కొందరు భక్తులు మెట్లమార్గంద్వారా స్వామివారిని దర్శించుకునేందుకు వస్తుంటారు.అయితే.. వానల నేపథ్యంలో మెట్ల మార్గంను మూసివేస్తున్నట్లు అధికారులు ప్రకటించారంట. వర్షం వలన అడవిలోని జంతువులు.. కొన్నిసార్లు మెట్ల మార్గంవైపుకువస్తుంటాయం. అందుకే.. ఈ మార్గంను ప్రస్తుతం భక్తులు వెళ్లకుండా.. తాత్కలికంగా మూసివేసినట్లు తెలుస్తోంది. భారీ వర్షాల నేపథ్యంలో తిరుమలలో జలాశయాలు అన్ని నిండుకుండలను తలపిస్తున్నాయి. దీంతో తిరుమల వాసులకు మాత్రం సమ్మర్ లో నీటి ఎద్దడి ఉండదని తెలుస్తోంది.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత షుగర్ బిపి పరీక్షలు



**వేములవాడ, డిసెంబర్ 01 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ గోల్డెన్ శాతవాహన ఆధ్వర్యంలో వేములవాడ అర్బన్ మండలం చీర్లవంచ గ్రామంలో గ్రామ ప్రజలకు ఉచిత షుగర్ బిపి వెయిట్ పరీక్షలు నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు మానవాడ శంకర్ మాట్లాడుతూ మధుమేహం బిపిఉన్న వ్యక్తులకు ఉచిత సలహాలు ఇవ్వడం జరిగింది. ఉదయం పూట నడక మిత ఆహారం తాజా కూరగాయలు ఆకుకూరలు భుజించాలని మద్యపానం ధూమపానం మానేయాలని వ్యాయామం చేయాలని సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు మానువాడ శంకర్ ఫాస్ట్ ప్రెసిడెంట్ అక్కనిపల్లి అజయ్ కుమార్ క్లబ్ ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్ పాశం నరసింహారెడ్డి క్లబ్ సెకండ్ వైస్ ప్రెసిడెంట్ చిలుపూరి రాములు క్లబ్ సభ్యులు వనపర్తి వెంకటేశం గ్రామ పుర ప్రముఖులు మహిళలు ప్రజలు పాల్గొన్నారు.

## గంజాయి సేవిస్తున్న ముగ్గురు యువకుల అరెస్ట్ రిమాండ్ కు తరలింపు



**వేములవాడ, డిసెంబర్ 01 (మన వార్త ప్రతినిధి నందు రావు):**రాజన్నసిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం కోలనూరు శివారులో ముగ్గురు యువకులు గంజాయి సేవిస్తున్నట్లు వచ్చిన నమ్మదగిన సమాచారం మేరకు వెళ్లి తనిఖీ చేయగా వారి వద్ద గంజాయి లభించింది. ముగ్గురు కలిసి గ్రామ శివారులో గంజాయి సేవించుటకు వెళ్తుండగా పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని స్టేషన్కు తరలించారు.నిందితుల వద్ద నిందితుల వద్ద 52 గ్రాముల గంజాయితోపాటు పల్సర్ బైక్ ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి ఈరోజు తేది 01-12-2024 రిమాండ్కు తరలిస్తున్నట్లు సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

## కిష్టన్న విగ్రహాన్ని ట్యాంక్ బండ్ మీద ఏర్పాటు చేయాలి



**-ఈటల రాజేందర్..**

**మల్కాజ్గిరి జిల్లా డిసెంబర్ 1 మన వార్త ప్రతినిధి అంతోని**: మలిదశ తెలంగాణ ఉద్యమంలో అమరుడు పోలీసు కిష్టయ్యకు గన్ పార్క్ వద్ద నివాళులు అర్పించిన మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్. ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ. తెలంగాణ మల్లి దశ ఉద్యమంలో శ్రీకాంతాచారి పెట్రోల్ పోసుకొని నిప్పంటిచ్చుకుంటే. తొలి అమరుడు పోలీసు కిష్టయ్య. 15వ వర్ధంతి సందర్భంగా తెలంగాణ జాతి విముక్తి కోసం తన ప్రాణాలను అర్పించారు. అమరవీరుల యొక్క త్యాగాలను స్మరించడం అంటే వారి ఆశయాలను కొనసాగించడమే. వారి ఆశయ సాధనకు ప్రభుత్వాలు కృషి చేయాలి. ప్రభుత్వాలు అమరవీరుల కుటుంబాలను ఆదుకోవాలి. కుటుంబాలకు ఉద్యోగాలు ఇవ్వాలి. ఇల్లు నిర్మించి ఇవ్వాలి,నెలవారి పెన్షన్ ఇవ్వాలి. త్యాగాల పునాదుల మీదనే తెలంగాణ రాష్ట్రంఏర్పడిందని. ప్రభుత్వాలు గుర్తుపెట్టుకోవాలి. పోలీసు కిష్టన్న విగ్రహాన్ని ట్యాంక్ బండ్ మీద ఏర్పాటు చేయాలి. జయంతి వర్ధంతి ఉత్సవాలను గొప్పగా నిర్వహించాలి అని అన్నారు.

## పరామర్శించిన టిపిసిసి రాష్ట ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య



**డిసెంబర్ 01బీ హన్మకొండ జిల్లాబీ పరకాల మండలం.**
**(మన వార్త ప్రతినిధి శనిగరపు రమేష్)**
ఈరోజు పరకాల మండలం మల్లక్కపేట గ్రామంలో దొమ్మటి సువర్ణ గారు అనారోగ్యంతో మరణించగ ఆమె పార్థివాదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించిన లిటీపిసిసి రాష్ట్ర ఉ పాధ్యక్షులు లిదొమ్మటి సాంబయ్యలివారి వెంట కాంగ్రెస్ పార్టీ పరకాల పట్టణ అధ్యక్షులు కొయ్యాడ శ్రీనివాస్, పరకాల పట్టణ ఉపాధ్యక్షులు ఒంటెరు శ్రావణ్ కుమార్, కౌన్సిలర్స్ పోరండ్ల సంతోష్, పసుల లావణ్య రమేష,మార్క రఘుపతి,నల్లెల్ల అనిల్, పాడి ప్రతాప్ రెడ్డి, డా.మడికొండ శ్రీనివాస్,మాజీ సర్పంచ్ అల్లం రఘుపతి, ఆముదాలపల్లి మల్లేశం,బొచ్చు భాస్కర్, సోషల్ మీడియా ఇంచార్జి శివకుమార్, గొట్టే రమేష్, బండి కుమార్ మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల నాయకులు, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## గిరిజన జాతి కోసం పోరాటం చేసిన గొప్ప వ్యక్తి పంతు నాయక్



**డిసెంబర్ 1 మన వార్తా ప్రతినిధి**
**-కర్తాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్..**
ఆమనగల్ మాజీ ఎంపీపీ గిరిజనుల ముద్దుబిడ్డ పంతు నాయక్ సేవలు చిరస్మరణీయమని కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. గిరిజన జాతి కోసం తన జాతి అభ్యున్నతి కోసం ఎంతగానో పోరాడిన మహానీయుడు పంతు నాయక్ అన్నారు. అలాంటి పంతు నాయక్ ఈరోజు తమ మధ్యన లేకపోవడం బాధాకరమని అన్నారు. ఆయన భౌతికంగా లేకపోవచ్చు కానీ ఆయన చేసిన సేవలు ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా ఉన్నాయని తెలిపారు. ఇవాళ ఆయన వర్ధంతి సందర్భంగా మైసిగండిలో ఆయన విగ్రహానికి పూలమాలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి లచ్చిరాం నాయక్ ప్రియా రమేష్ మాజీ సర్పంచ్ తులసి రామ్ నాయక్ ఐక్యవేదిక అధ్యక్షులు రాఘవేందర్ పంతు నాయక్ కుమారుడు భాస్కర్ నాయక్ నాయకులు కృష్ణ గోపాల్ రాజ్ కుమార్ అంజి జగన్ శ్రీకాంత్ భాస్కర్ శ్రీను నాయకులు తదితరులు పాల్గొన్నారు

## నూకలమర్రి గ్రామానికి సబ్ స్టేషన్ మంజూరు



**వేములవాడ డిసెంబర్ 01 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**గత ప్రభుత్వం హామీ ఇచ్చి నేరవేర్చకపోయినా కానీ, గత అసెంబ్లీ ఎన్నికల్లో శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శశ్రీనివాస్ నూకాలమర్రి గ్రామానికి వచ్చి,ఇచ్చిన హామీ మేరకు వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామనికి 2 కోట్ల 33 లక్షల 72 వేల రూపాయలతో 33/11 సబ్ స్టేషన్ ను మంజూరు చేశారు.. నూకలమర్రి ప్రజల, చుట్టూ గ్రామాల ప్రజల కొన్ని యేండ్ల కల సాకరం అయ్యింది ,ఈ సందర్భంగా మా తరపున, గ్రామ ప్రజల తరపున,చుట్టూ గ్రామాల తరపున శాసన సభ్యులు,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్నీ మర్యాదపూర్వకంగా కుటుంబ సమేతంగా కలిసి, శాలువ తో సన్మానించి, స్వీట్ తినిపించి ధన్యవాదములు తెలిపిన తాజా మాజీ ఎంపీటీసీ బొడ్డు శంకరవ్వ రాములు బొడ్డు శంకరవ్వ రాములు తాజా, మాజీ ఎంపీటీసీ నూకలమర్రి, వెంకటాంపల్లి.

## బాధిత కుటుంబానికి సీఎం సహాయ నిధి నుంచి ఐదు లక్షల రూపాయలు మంజూరు



**-బాధిత కుటుంబానికి చెక్కును అందించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్...**
**వేములవాడ, డిసెంబర్ 01 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
వేములవాడ పట్టణానికి చెందిన పన్యాల శ్రీచరణ్ గత ఆరు నెలల కిత్రం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. వారి కుటుంబానికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సీఎం సహాయ నిధి నుంచి 5 లక్షల చెక్కును ఆదివారం బాధిత కుటుంబానికి అందజేశారు. సీఎం సహాయనిది నుంచి ఐదు లక్షల చెక్కు మంజూరుకి కృషిచేసి అందించిన స్థానిక ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రోండి రాజు, మార్కెట్ కమిటీ,మున్సిపల్ వైస్ చైర్మన్స్ బింగి మహేష్,కనికరపు రాకేష్,డైరెక్టర్స్ ఖమ్మం గణేష్,వస్తాదు కృష్ణ,కౌన్సిలర్ ఇప్పపూల అజయ్,నాయకులు చిలుక రమేష్, కూరగాయల కొమురయ్య,ఫిర్ మహమ్మద్,కోయినేని శ్రీనివాస్,తోట రాజు,కొలకాని రాజు,పుల్కం రాజు,కొత్త అనిల్,వారాల దేవయ్య తదితరులు ఉన్నారు.

## అల్వాల్ సొసైటీ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు



**మల్కాజ్గిరి జిల్లా డిసెంబర్ 1 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని :** మల్కాజ్గిరి జిల్లా అల్వాల్ సర్కిల్ లోని అల్వాల్ సొసైటీస్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్రి రాజశేఖర్ రెడ్డిని అసోసియేషన్ సభ్యులు కలిశారు. నార్త్ అల్వాల్ సొసైటీస్ అసోసియేషన్ లోని 20 కాలనీల కు చెందిన సభ్యులు ఎమ్మెల్యేను కలిసి 1. అల్వాల్ ప్రాంతంలోని ఇందిరా గాంధీ విగ్రహం సర్కిల్ వద్ద ట్రాఫిక్ సమస్య తీవ్రతకు పరిష్కారంచూపాలని. 2. ఐ.జి స్టాచ్యు నుండి మంగాపూర్ కాలనీ వరకు రోడ్డు విస్తరణ చేయాలని. 3. బాక్స్ డ్రైన్ పనులు అల్వాల్ హిల్స్ రోడ్డు నెంబర్ 11 నుండి సిటిజన్ కాలనీ రోడ్డు నంబర్ 3.వరకు నిర్మించాలని,డ్రైనేజీ ఔట్లెట్ లేనిప్రాంతాలైన. 4. అల్వాల్ హిల్స్ టెంపుల్, శక్తి గణేష్ నగర్, సాయి బాబా నగర్ మరియు ప్రగతి శీల్ ఎన్క్లేవ్ ప్రాంతాలకు డ్రైనేజీ ఔట్లేట్ సమస్య పరిష్కరించాలని అవసరమైన చోట సి.సి రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని అంతే కాకుండా అల్వాల్ ప్రజలకు ఎం.ఎం.టి.ఎస్ ను అందుబాటులోకి తేవాలని తదితర సమస్యలను వారు ఎమ్మెల్యేను దృష్టికి తెచ్చారు. ఎమ్మెల్యే నార్త్ అల్వాల్ సొసైటీస్ అసోసియేషన్ సభ్యులు చెప్పిన సమస్యలు తన దృష్టిలో ఉన్నాయని, అల్వాల్ సర్కిల్ సమస్యల పై ఇదివరకే బల్దియా కమీషనర్ దృష్టికితీసుకెళ్లానని,రానున్న బడ్జెట్ కేటాయింపుల్లోప్రతిపాదనలకు ఆమోదం లభిస్తుందని,ఇప్పటికే కొన్నిసమస్యల పై జిల్లా కలెక్టర్ దృష్టికి కూడా తీసుకెళ్లానని, అదే విధంగా మెట్రో రైల్ మల్కాజిగిరి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులోకి తేవడం కోసం తన ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతున్నాయని, ఇటీవల మెట్రో సాధన సమితి సభ్యులతో కలిసి ఇంజనీర్ ఇన్ చీఫ్ మధుసూధన్ రెడ్డి కి వినతిపత్రం అందజేశామని త్వరలోనే అన్ని అభివృద్ధి పనులను ప్రారంభించడం జరుగుతుంది అని అన్నారు.

## ఐఎంఏ సేవలు అభినందనీయం ఉచిత వైద్య శిబిరం ప్రారంభంలో ప్రభుత్వ విప్



**-వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్.....**
**రుద్రంగి డిసెంబర్ 01 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**
ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) ఆధ్వర్యంలో ప్రజలకు వైద్య సేవలు అందించడం అభినందనీయమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కొనియాడారు. రుద్రంగి మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఐఎంఏ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయగా, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐఎంఏ ఆధ్వర్యంలో విప్ ను సన్మానించారు. అనంతరం ప్రభుత్వ విప్ మాట్లాడారు. ఐఎంఏ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు ఉచితంగా పరీక్షలు మందులు అందజేస్తున్నారని వివరించారు. ప్రజలకు అందుబాటులోనే వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడాన్ని అభినందించారు. 500 మంది పేషెంట్స్ కి సేవలు. ఈ క్యాంపులో సుమారు 500 మంది పేషెంట్స్ కి రాజన్న సిరిసిల్ల ఐఎంఏ డాక్టర్ల బృందం ప్రెసిడెంట్ డాక్టర్ ఎన్ శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ చికోటి సంతోష్ కుమార్, సెక్రటరీ డాక్టర్ అభినయ్, ఉమెన్ వింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ లీల శిరీష, డాక్టర్ శోభారాణి, డాక్టర్ పి తిరుపతి, డాక్టర్ ఆర్ తిరుపతి, డాక్టర్ అనిత, డాక్టర్ ఆర్ ప్రవీణ్, డాక్టర్ అనంత్ బృందం ఐఎంఎ పి ఆర్ ఓ భాస్కర్ గారు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు. శిబిరంలో సాధారణ వైద్య నిపుణులు, పిల్లల వైద్య నిపుణులు, స్త్రీల సంబంధిత వైద్య నిపుణులు, ఆర్థోపెడిషన్ జనరల్ సర్జన్ వారు వైద్య సేవలు అందించారు. ఉచిత పరీక్షలు సి బి పి, ఆర్ బి ఎస్, ఈ సి జి లాంటి వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేసినారు

## డంపింగ్ యార్డ్ లో పారిశుద్ధ్య కార్యక్రమంలో పాల్గొన్న మేయర్ శాంతి కోటేష్ గౌడ్



**మేడ్చల్ జిల్లా డిసెంబర్ 1 జిల్లా ప్రతినిధి అంతోని :**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా జవహర్ నగర్ కార్పొరేషన్ పరిధిలోని వీధి దీపాల ప్రారంభించి. అనంతరం డంపింగ్ యార్డ్ లో పారిశుద్ధ్య కార్యక్రమంలో పాల్గొన్న మేయర్ శాంతి కోటేష్ గౌడ్ మరియు డిప్యూటీ మేయర్ శ్రీనివాస్. మరియు కమిషనర్ ప్రవీణ్ రెడ్డి మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## బొల్లమల్ల నర్సింగ్ రావుకు గౌరవ డాక్టరేట్



**-నిస్వార్థ సేవకు దక్కిన అరుదైన గౌరవం...**
**కుత్బుల్లాపూర్,డిసెంబర్, 01,(మన వార్త)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కు చెందిన నర్సింగ్ సామాజిక సేవలను గుర్తించిన అమెరికన్ యూనివర్సిటి ఫర్ గ్లోబల్ పీస్
ముంబైలో ప్రొఫెసర్ మధు క్రిషన్ చేతుల మీదుగా డాక్టరేట్ అవార్డు పొందిన నర్సింగ్ రావు. నిస్వార్థ సమాజ సేవకుడికి అరుదైన గౌరవం దక్కింది. ప్రముఖ సమాజ సేవకులు, మాల మహానాడు రాష్ట్ర సెక్రటరీ జనరల్, సీనియర్ జర్నలిస్ట్ బొల్లమల్ల నర్సింగ్ రావు చేస్తున్న సామాజిక సేవలను అమెరికన్ యూనివర్సిటి ఫర్ గ్లోబల్ పీస్ గుర్తించింది. మహారాష్ట్ర రాజధాని ముంబైలో ఆదివారం జరిగిన ఓ కార్యక్రమంలో అమెరికన్ యూనివర్సిటి ఫర్ గ్లోబల్ పీస్ అంబాసడర్, చైర్మన్ అండ్ చీఫ్ రెక్టర్ ఆఫ్ ఏయుజీపీ, ఎమినెంట్ సైంటిస్ట్ ప్రొఫెసర్ డాక్టర్ మధు క్రిషన్ చేతుల మీదుగా బొల్లమల్ల నర్సింగ్రావు ప్రతిష్టాత్మకమైన గౌరవ డాక్టరేట్ అవార్డు పొందారు. హొలిస్టిక్ మెడిసిన్ రీసెర్చ్ ఫౌండేషన్ చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ దీపక్ రౌత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ డాక్టర్ మధు క్రిషన్తో పాటు ఫరాబీ కజఖ్ నేషనల్ యూనివర్సిటి ఛాన్సలర్ ప్రొఫెసర్ డాక్టర్ డేమ్ తత్యానమాల్, శ్రీలంక మెడిసిన ఆల్టర్నేటివ డైరెక్టర్లు రోషన్ మద్దుమగె, సుగత్ కోటిన్కడువల పాల్గొన్నారు. అంతేకాక నర్సింగ్రావు మాల మహానాడు రాష్ట్ర నాయకులుగా పనిచేస్తూ దళితులకు ఎలాంటి ఆపద వచ్చినా తాను ముందుండి పోరాడతారు. పాత్రికేయ రంగంలో కూడా అందరి మన్ననలు పొందారు. నర్సింగ్రావు ఒక ప్రకటనలో స్పందిస్తూ తనకు ఈ డాక్టరేట్ అవార్డు ఇవ్వడం పట్ల ఎంతో సంతోషంగా ఉందని, తన సేవలను గుర్తించి డాక్టరేట్ అవార్డును ప్రధానం చేసిన అమెరికన్ యూనివర్సిటీ ఫర్ గ్లోబల్ పీస్ సంస్థకు, ప్రొఫెసర్ డాక్టర్ మధు క్రిషన్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతీ ఒక్కరూ సమాజం పట్ల బాధ్యతతో వ్యవహరించాలని, నిరుపేదలకు, అభాగ్యులకు మనకు తోచిన విధంగా సహాయం చేయాలని నర్సింగ్రావు సూచించారు. అదేవిధంగా తనకు అండగా నిలిచిన ప్రతీ ఒక్కరికి నర్సింగ్రావు కృతజ్ఞతలు తెలియజేశారు.

## జడ్పీహెచ్ఎస్ లో ప్రజాపాలనా దినోత్సవం



**-విద్యార్థులకు పలు సూచనలు చేసిన ఎంఈఓ బస్వరాజ్ ..**
**జహీరాబాద్, డిసెంబర్ 1 (మన వార్తా):** జహీరాబాద్ నియోజకవర్గ కేంద్రం శాంతినగర్ పరిదిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా జరిపారు. రాష్ట్ర విద్యాశాఖ సూచనల మేరకు జహీరాబాద్ మండల విద్యాధికారి బసవరాజ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించగా, ప్రత్యేక ఆహ్వానితులుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శేఖాపూర్ ప్రధాన ఉపాధ్యాయులు బాలగోపాల్, రెగోడ్ మండల మాజీ విద్యాధికారి అశోక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు "పునరుత్పాదక ఇంధన వనరు" అనే అంశం పై వ్యాస రచన పోటీ నిర్వహించారు. ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. అనంతరం ఎంఈఓ బస్వరాజ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల లలో విద్య పట్ల మంచి అవగాహన ఉన్న ఉపాధ్యాయులు ఉంటారని, ప్రభుత్వం పలు ప్రతిభా పరీక్షలు నిర్వహించి ప్రభుత్వ ఉపాధ్యాయులను నియమిస్తారని, కావున ప్రభుత్వ పాఠశాల లలోమెరుగైన విద్యా లభిస్తుందని అన్నారు. ఉపాధ్యాయులు బోధించిన పాఠాలను చిత్తశుద్ధితో విని, మంచి విద్యా బుద్ధులు నేర్చుకుని, ఉన్నత స్థాయిలో ఎదిగి తల్లి తండ్రులకు ఆశయాలను నెరవేర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు కే శివరాజ్, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, బీరయ్య, ఇర్ఫాన్, నసీం, కరణ్ లు పాల్గొన్నారు.

## కాకతీయ కమ్మ సంఘం కార్తీక మాస వనభోజనమహోత్సవం



**హుజూర్ నగర్ డిసెంబర్ 1 మన వార్త** సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణంలోని కాకతీయ కమ్మ సంఘం కార్తీకమాస వనభోజన మహోత్సవం కార్యక్రమం కోట లక్ష్మి నరి సింహారావు వారి తోటలో ఘనంగా నిర్వహించిన హుజూర్ నగర్ కాకతీయ కమ్మ సంఘం కమిటీ సభ్యులు కార్తీక మాసంలో ఆఖరి ఆదివారం స్వామివారికి పూజా కార్యక్రమం నిర్వహించినారు పిమట పలు రకాల పండ్లను పర్వాన్నాలనుస్వామివారికి వేధించారు వచ్చిన కమ్మ సంఘం కులస్తులందరికీ స్వామివారి తీర్థప్రసాదాలు వినియోగించడం జరిగినది పిమ్మట పెద్దలైన వారిని మర్యాదపూర్వకంగా పలకరించుకోవడం పెద్దలను గౌరవంగా సన్మానించుకోవడం జరిగింది. పిమ్మట చిన్నపిల్లల నుండి పెద్ద పిల్లల వరకు కల్చరల్ ప్రోగ్రామ్స్ నిర్వహించిన కమ్మ సంఘ కమిటీ వచ్చిన ప్రతి ఒక్కరికి మంచి రుచికరమైన భోజన ఏర్పాట్లు చేయడం జరిగినది కల్చరల్ ప్రోగ్రాంలో గెలిచిన వారికి పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు ఇవ్వబడినవి.

## చింతలపల్లి లో ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీ



**- ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ...**

**- ఎమ్మార్పీఎస్ యువజన కమిటీ విభాగం వేయడం జరిగింది**


**ఎల్కతుర్తి డిసెంబర్ 01( మన వార్త ప్రతినిధి అడ్డూరి అనిల్)** చింతలపల్లి గ్రామంలో ఎమ్మార్పీస్ అధ్యక్షులు : బొంకూరి సదానందం, ఉపాధ్యక్షులు :బొంకూరి కరుణాకర్, గొల్లమందల చౌరి,ప్రధాన కార్యదర్శి: చిలుముల స్వామి, క్యాషియర్: చిలుముల రమేష్, సంయుక్త కార్యదర్శి: బొంకూరి సురేష్, మరియు గౌరవ సలహాదారులు : అడ్డూరి కొమురయ్య,బొంకూరి ఐలయ్యకార్యవర్గ సభ్యులు:- అడ్డూరి బాబు, అడ్డూరి రమేష్,బొంకూరి కార్తీక్, బొంకూరి క్రాంతి,బొంకూరి క్రాంతి కుమార్,చిలుముల రాజేందర్, చుంచు అశోక్, చిలుముల రవి, మైస ప్రశాంత్... పలువురు పాల్గొన్నారు.అలాగే ఎమ్మార్పీఎస్ యువజన విభాగం కూడా కమిటీ వేయడం జరిగింది.అధ్యక్షులు: మైస శ్రీకాంత్, ఉపాధ్యక్షులు : చిలుముల అరుణ్, ప్రధాన కార్యదర్శి: బొంకూరి ప్రశాంత్, కోశాధికారి: రామంచ సందీప్, సంయుక్త కార్యదర్శి: బొంకూరి ఆనంద్,బొంకూరి చందు, క్యాషియర్: చిలుముల సునీల్,గౌరవ సభ్యులు: అడ్డూరి శ్రీకాంత్, అడ్డూరి నవీన్, బొంకూరి వంశీ, అడ్డూరి అనిల్, బొంకూరి అనిల్.కార్యవర్గ సభ్యులు: అడ్డూరి ప్రశాంత్, చిలుముల సురేందర్, మైస పవన్,బొంకూరి చందు, అడ్డూరి సుధాకర్, బొంకూరి సిద్దు, బొంకూరి బాలు, బొంకూరి టిల్లు పలువురు యూత్ సభ్యులుకార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రపంచ పరిచర్య సంస్థ దేవుని సంఘము



**మల్కాజ్గిరి జిల్లా డిసెంబర్ 1 మన వార్తా జిల్లా ప్రతినిధి** : దేవుని సంఘంంము యవ్వనస్తులు, తల్లి ప్రేమతో పర్యావరణ పరిశుభ్రతలో ముందుంది. ప్రాజెక్ట్ సికింద్రాబాద్. తెలంగాణను ఆహ్లాదకరమైన ప్రదేశంగా మారుస్తుంది.గ్రీన్ ఎర్త్ ప్రాజెక్ట్ అనేది పర్యావరణ పరిరక్షణ చర్య. ఇది వాతావరణ మార్పు మరియు పర్యావరణ కాలుష్యంతో బాధపడుతున్న భూమిని ఆరోగ్యకరమైన నివాసంగా మార్చుటకు పట్టణ ప్రాంతాలు, ఉద్యానవనాలు, నదులు మరియు అడవులను శుద్ధి చేస్తుంది. %గూాజ్గు ఔూా% అధికారి మాట్లాడుతూ, "తన కుటుంబాన్ని ప్రేమించే 'తల్లి హృదయం'తో ప్రపంచ కుటుంబానికి స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలనే ఉద్దేశ్యంతో యువత కలిసి వచ్చారు, మరియు "%గూాజ్గు ఔూా% సంస్థ పేరులోని అర్థాన్ని ఆచరణలో పెట్టే అర్థవంతమైన కార్యాచరణ ఇది. 'మనం ఒకే కుటుంబంగా మారి ప్రపంచాన్ని ఆది నుండి అంతం వరకు రక్షిద్దాం ఈ స్థలాన్ని సందర్శించిన డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత రెడ్డి ఈ నగర ప్రాంతాన్ని శుభ్రపరచుటకు వచ్చిన యవ్వనస్థులకు కృతజ్ఞతలు తెలుపుతూ వారిని ప్రోత్సహించారు. నగరపాలక సంస్థలో భాధ్యతలు నిర్వహిస్తున్న జోనల్ కమిషనర్ ఎన్.రవికిరణ్ కూడా కార్యక్రమానికి మద్దతు తెలిపారు.ఈ ఉదయం, సుమారు 120 మంది సభ్యులు, వారి కుటుంబాలు, సహోద్యోగులు మరియు పరిచయస్తులు సీతాపాల్మండి రైల్వే స్టేషన్ నుండి బ్రాహ్మణవాడి లేన్ వరకు 2 కి.మీ. విభాగం శుభ్రపరుచుటకు తమ సెలవులను ఉపయోగించుకున్నారు. భారతదేశంలోనే కాకుండా దేవుని సంఘం ఉన్న స్థలంలో ప్రపంచవ్యాప్తంగా 175 దేశాలలో 7,800 ప్రాంతాలలో కూడా పనిచేస్తుంది.1964లో కొరియాలో ప్రారంభమైన దేవుని సంఘం, ఈ సంవత్సరం 60వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటుంది, ఇప్పటి వరకు, వారు ప్రపంచవ్యాప్తంగా విపత్తు ఉపశమనం, వాతావరణ మార్పుల ప్రతిస్పందన మరియు రక్తదానం వంటి 29,000 కంటే ఎక్కువ సామాజిక సహకార కార్యకలాపాలలో పాల్గొన్నారు.

## చిత్తశుద్ధితో అందరి మన్ననలను పొందాడు




**-పదవీ విరమణ పొందిన కుమారస్వామిలి...**

**హసన్ పర్తి డిసంబర్ 1(మనవార్తప్రతినిధి కొడెపాక(శ్రీకాంత్):** చిత్త శుద్ధితో పనిచేసిన కుమారస్వామి అందరి ఆదరాభిమానాలతో పదవి విరమణ పొందడం అభినందనీయమని ఆర్ అండ్ బి ఇఇ సురేష్ బాబు అన్నారు. ఆదివారం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో పదవి విరమణ పొందిన గోపరాజు కుమార్ స్వామిని అధికారులు, తోటి సిబ్బంది బంధువులు,మిత్రులు శాలువాలతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. హసన్ పర్తి మండల కేంద్రం 66 డివిజన్ కి చెందిన కుమారస్వామి ఆర్ అండ్ బి లో 37 సంవత్సరాలుగా పనిచేస్తూ అంచలంచెలుగా ఎదిగి డిజిల్ రోడ్ రోలర్ గా పదవీ విరమణ చేశారు.ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ పదవి విరమణ అనేది ప్రతి వ్యక్తి జీవితంలో మైళ్ళు రాళ్ళలో ఒకటని అన్నారు. అత్యంత నిజాయితీ, మంచి మనస్సు తో పనిచేసిన వారు పదవి విరమణ అనంతరం సుఖసంతోషాలతో గడుపుతారని పేర్కొన్నారు. ప్రతి వ్యక్తి జీవితంలో పదవీ విరమణ పొందడం కీలక ఘట్టమని అన్నారు. డిఇ రాజా పాండ్యా మాట్లాడుతూ ప్రస్తుతం పని చేస్తున్న ఉద్యోగులు పదవి విరమణ పొందిన కుమారస్వామి ఆశయాలను,ఆదర్శాలను,సేవలను ఆకళింపు చేసుకోవాలని పేర్కొన్నారు. కుమార స్వామి తన సర్వీసు కాలంలో అనేక అవార్డులు పొందడం, ఆయన చేసిన సేవలకు నిదర్శనమని కొనియాడారు.అనంతరం విరమణ పొందిన కుమారస్వామి మాట్లాడుతూ తన సర్వీస్ కాలంలో తనకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఆర్ అండ్ బి ఏఇ జయశ్రీ తో పాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని రక్షించుకుందాం రిజర్వేషన్లు కాపాడుకుందాం




**గంభీరావుపేట డిసెంబర్ 1 మన వార్త,( ప్రతినిధి )** మహానాడు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం ఆధ్వర్యంలో గంభీరావుపేట మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం దోసల చంద్రం మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రక్షించుకుందాం రిజర్వేషన్లు కాపాడుకుందాం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొదలుపెట్టిన ఎస్సీ వర్గీకరణ ప్రక్రియను వెంటనే నిలిపివేయాలి ఎస్సీ వర్గీకరణ ప్రక్రియను వెంటనే నిలిపివేయాలి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు నుంచి అనగా జూన్ 2 2014 నుండి ఇప్పటివరకు ప్రభుత్వం నుండి పథ కాల వారిగా లబ్ధి పొందిన 59 షెడ్యూల్డ్ కులాల వారిగా వివరాలపై శ్వేత పత్రం విడుదల చేయాలి ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలి అత్యున్నత న్యాయస్థానాల్లో సుప్రీంకోర్టు హైకోర్టు జిల్లా కోర్టులో కూడా ఎస్సీ రిజర్వేషన్ అమలు చేయాలిరాష్ట్ర ప్రధాన కార్యదర్శి దోసల ఉపేంద్ర మాట్లాడుతూఎస్సి కులాల వార్షిక ఆదాయ పరిమితిని రూపాయలు 12 లక్షల పెంచాలి హైదరాబాదు నగరంలో మాలలకు ఆత్మగార భవనం కోసం 10 ఎకరాల స్థలం కేటాయించి 10 కోట్ల నిధులతో నిర్మాణం చేపట్టాలి అలాగే ఎస్సి ఉప కులాలైన నేతకాని మాల దాసరి మహరి తదితర కులాలకు ఆత్మగౌరవ భవనాలు నిర్మించాలి. దేశంలో బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఎస్సీ వర్గీకరణ అమలు చేసే ప్రక్రియ ఇంతవరకు ఎందుకు ప్రారంభించలేదు కేంద్ర ప్రభుత్వం మరియు బిజెపి పార్టీ సమాధానం చెప్పాలి. కారంచేడు సంఘటనలో మాదిగ సామాజిక వర్గంపై కమ్మ సామాజిక వర్గం ఉమ్మడిగా దాడి చేసి ఊచకోత కోస్తే మాదిగ సోదరులకు అండగా నిలిచి నిందితులకు శిక్ష పడేలా మాలలు ఉద్యమం చేశారు ఈ ఉద్యమం కేవలం ఆంధ్రప్రదేశ్ కు.ఉపేంద్ర మండల అధ్యక్షులు లక్కం బాబు మల్యాల రాజవీర్ మాలల ఐక్యవేదిక నాయకులు బిట్ల శివ శ్రీనివాస్ కుమార్ దోసల రాజు తోడేటి సుదర్శన్ టేకుమల్ల బాలయ్య దోసల వికాస్ బాబు టేకు మల్ల రాజు బండ నవీన్ జీడి మల్లేశం జీడి రమేష్ తుమ్మల శంకర్ టేకుమల చక్రధర్ దోసల రామచంద్రం మల్లేశం గాదం బాల్ నర్స్ కత్తిరి సత్తిష్ తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ నూతన పాలక వర్గానికి సన్మానించిన రాజరాజేశ్వర క్షేత్ర ఆర్యవైశ్య వాసవి అన్నపూర్ణ నిత్యన్నదాన సత్రం



**వేములవాడ డిసెంబర్ 01 (మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )** వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గాన్ని శ్రీ రాజరాజేశ్వర క్షేత్ర ఆర్యవైశ్య వాసవి అన్నపూర్ణ నిత్యన్నదాన సత్రం ట్రస్ట్ వ్యవస్థాపకులు తాటికొండ పవన్ కుమార్- వాణి దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ మేరకు ఆదివారం శ్రీ రాజరాజేశ్వర క్షేత్ర ఆర్యవైశ్య వాసవి అన్నపూర్ణ నిత్యన్నదాన సత్రం ట్రస్ట్ వద్ద మార్కెట్ కమిటీ చైర్మన్ రోండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, డైరెక్టర్ లు దైత కుమార్,చికోటి నాగరాజు, ఖమ్మం గణేష్, షేక్ సాబీర్, వస్తాద్ కృష్ణ, కత్తి కనకయ్య,శివ సాయి అభ్యుదయ సంఘం అధ్యక్షులు ఎర్రవల్లి రాజశేఖర్ వాసవి డివైన్ క్లబ్ అధ్యక్షులు దైథ సంపత్ జిల్లా యువజన సంఘం కోశాధికారి చేపూరి సురేష్ పట్టణ ఆర్యవైశ్య సంఘం మాజీ కోశాధికారి గజవాడ నాగరాజు వేములవాడ పట్టణ ఆర్యవైశ్య సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి జిల్లా రమేష్ జిల్లా వైశ్య సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ దెబ్బేటి ప్రవీణ్ వాసవి మిత్ర మండలి సభ్యులు నాగుబోతు రఘురామ్ కేటగిరి రాజేందర్ వైశ్య సంఘం నాయకులు తమ్మిశెట్టి అశోక్ హనుమాన్ భజన మండలి సభ్యులు ఉప్పలంచ సత్యనారాయణ లైన్స్ క్లబ్ సభ్యులు బచ్చు వంశీ బచ్చు వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల స్థూపం వద్ద పోలీస్ కృష్ణయ్యకు ఘనంగా నివాళులర్పించిన నాయకులు



**-ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బయ్యా స్వామి,పులి రజనీకాంత్..**

**హన్మకొండ డిసెంబర్ 1(మనవార్తప్రతినిధి కొడెపాక(శ్రీకాంత్):** హనుమకొండ అదాలత్ ఆవరణలో మలిదశ తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడు పోలీస్ కృష్ణయ్య జయంతి వర్ధంతిలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్ అన్నారు.హనుమకొండలోని ఆదాలత్ లో గల అమరవీరుల స్తూపం వద్ద వరంగల్ జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్ష,కార్యదర్శులు బయ్య స్వామి, పులి రజనీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని, పోలీస్ కృష్ణయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్ మాట్లాడుతూ మలిదశ తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం సబ్బండ వర్గాలు చేస్తున్నటువంటి ఉద్యమాన్ని చూసి, చల్లించిపోయి,తనంతట తానే కాల్చుకొని తొలి అమరుడయ్యాడని, అలాంటి మా ముదిరాజ్ ముద్దుబిడ్డ జయంతి, వర్ధంతిలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని, అప్పుడే తన ఆత్మకు శాంతి చేకూరుతుందని అన్నారు.ముదిరాజు మహాసభ తరపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అలాగే ప్రతి పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ కృష్ణయ్య చిత్రపటాన్ని ఏర్పాటు చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.ట్యాంక్ పందు పైన పోలీస్ కృష్ణయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని,అలాగే తెలంగాణ మలిదశ ఉద్యమంలో తొలి అమరుడిగా ప్రకటించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బుస్సా మల్లేశం, చొప్పరి సోమయ్య,ఎన్నారై రాజకుమార్,దువ్వా నవీన్, చుంచు కృష్ణ, పిట్టల రమేష్, భయ్యా శోభన్, ఇప్ప సాంబమూర్తి, కోరబోయిన రవి,పులి విక్రం,ప్రభాకర్, రోగుల సతీష్,పుట్ట మహేందర్, సంగారబోయిన ఉమేష్, వాసు, రాజు,శేఖర్, శివ, దేవేందర్, హరికృష్ణ, అశోక్,గోపి,అనురాధ, మహేందర్, విజేందర్, నరేష్, కనకరాజు, రమేష్, చంద్ర, మధుసూదన్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గ్యారంటీల గారడి, 6 అబద్ధాలు,66 మోసాలు




**మల్కాజ్గిరి జిల్లా డిసెంబర్ 1 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని** :రేవంత్ రెడ్డి వచ్చిన తర్వాత రెండే కార్యక్రమాలు చేస్తున్నాడు.ఒకటి ఇల్లు కూలగొట్టడం రెండు భూములు గుంజుకోవటం. అన్ని రంగాల్లో విఫలమైన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం. దిల్ సుక్ నగర్, బృందావన్ హోటల్లో కాంగ్రెస్ గ్యారంటీల గారడి, 6 అబద్ధాలు - 66 మోసాలు మీద మీడియా సమావేశం నిర్వహించిన మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్.సంవత్సరం పూర్తి కావస్తున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పది రోజులపాటు సంబరాలకుపిలుపునిచ్చింది. ఒకవైపు హామీలు ఇచ్చి ప్రజలను వంచించింది, మోసం చేసింది ప్రభుత్వం.ఆరు గ్యారెంటీ ల పేరుట 66 హామీలు ఇచ్చి కేవలం ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం తప్ప ఎక్కడ ఒక్క హామీని సంపూర్ణంగా అమలు చేసిన పాపాన పోలేదు.రైతులు, నిరుద్యోగ యువత, మహిళలు, ఆటో డ్రైవర్లు, కౌలు రైతులు అన్ని వర్గాల ప్రజలు.. ఈ ప్రభుత్వ నైజం తెలియడానికి 9 నెలల సమయమే పట్టిందని భావిస్తున్నారు. అన్ని రంగాల్లో విఫలమైన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం.బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ హామీల గారడీలను ప్రతి గడపకు, ప్రతి వాడకు, ప్రతి గ్రామానికి తీసుకువెళ్లే కార్యక్రమాన్ని ఆవిష్కరించింది.ప్రభుత్వం అంటే ప్రజలను ఆదుకోవాలి కానీ రేవంత్ రెడ్డి వచ్చిన తర్వాత రెండే కార్యక్రమాలు చేస్తున్నాడు. ఒకటి ఇల్లు కూలగొట్టడం రెండు భూములు గుంజుకోవటం.హైడ్రా అని ఒక డ్రామా చేసి స్వయంగా ప్రభుత్వపరమైన అనుమతులతో కట్టుకున్న ఇళ్లను ఎలా కూల్చివేశారు చూశారు. ప్రజల యొక్క చైతన్యం భారతీయ జనతా పార్టీ అండతో ప్రజాక్షేత్రంలో వస్తున్నటువంటి కోపానికి ప్రభుత్వం తోక ముడిచింది. హైడ్రా పేరిట కూల్చివేతలో ఆపేసింది.మూసీ నది ప్రక్షాళన పేరిట ఒక పెద్ద స్కెచ్ వేశాడు రేవంత్ రెడ్డి.కెసిఆర్ కాళేశ్వరం స్కెచ్ వేసుకున్నాడు అలాంటి ప్రాజెక్టులు లేవు కాబట్టి మిగిలింది మూసి ప్రక్షాళన అని ఢిల్లీ వెళ్లి వాళ్ల హై కమాండ్ తో ఏం మాట్లాడుకున్నాడో కానీ సుందరీకరణ పేరిట వేలాది ఇల్లు రివర్ బెడ్ లో ఉన్నాయి, బఫర్ జోన్, ఎఫ్టిఎల్ లో ఉన్నాయని చెప్పి ప్రజలు ఏడుస్తున్నా కూడా వందల మంది పోలీసులు మధ్యలో కూలగొట్టే ప్రయత్నం చేశారు. మూసి పరివాహక ప్రాంత ప్రజల చైతన్యంతో ఇల్లు కూలగొడితే ఖబర్దార్ అని ప్రభుత్వాన్నిహెచ్చరించడంతో కొంత వెసులుబాటు పొందారు.

## ఎమ్మెల్యే కు కృతజ్ఞత తెలిపిన స్థానికులు..



**మల్కాజ్గిరి జిల్లా డిసెంబర్ 1 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని** : మల్కాజ్గిరి నియోజకవర్గం వెంకటాపురం డివిజన్ కు చెందిన శాంతి కిరణ్ అరుంధతి హాస్పిటల్ లో కంటి చూపు కు సంబంధించిన ఏ సి ఎల్ శాస్త్ర చికిత్స అరుంధతి ఆసుపత్రిలో ఉచితంగా చేయించుకున్నందుకు. మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కి కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అనిల్ కిషోర్.విజయ్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మాల సింహ గర్జనకు బయలుదేరిన కల్వకుర్తి సింహాలు



**డిసెంబర్ 02మన వార్తా ప్రతినిధి**
**-అంబేద్కర్ విగ్రహానికి నివాళు లర్పించిన మాలలు...**
**-తలపెట్టిన మాలల సింహ గర్జన సభ విజయవంతం కావాలి...**

కల్వకుర్తి నియోజకవర్గంలోని గచ్చు బావి నుండి భారీ సంఖ్యలో మాలకులస్తులు బ్యాండ్ బాజాలతో టపాకాయలు కాలుస్తూ భారీగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి పంబల సుధాకర్ మాట్లాడుతూ మాల కులస్తులు అంటేనే ప్రతి ఒక్కరూ చిన్నచూపు చూస్తున్నారని రాజకీయ నాయకులు మాలలు అంటే కించపరిచే విధంగా చూస్తున్నారని మాలలు అంటే ఏంటి మాలల సత్తా ఏంటి ఈ సింహ గర్జన ద్వారా తెలియజేస్తామని ప్రతి ఒక్కరికి బుద్ధి చెప్తామని రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల నుంచి 119 నియోజకవర్గాల నుండి వివేక్ ఆధ్వర్యంలో ఫార్యట్ గ్రౌండ్ లో సింహ గర్జన ద్వారా మాల సింహాల సత్తా ఏంటో చూపిస్తామని ఈ కార్యక్రమానికి మాల అనుబంధ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో కల్వకుర్తి మండలం నుంచి బయలుదేరిమహబూబ్ నగర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి భారీ సంఖ్యలో తరలి వెళ్లడం జరిగిందని.మాలల ఆత్మగౌరవాన్ని చాటి చెప్పే విధంగా నిర్వహించబోయే ఈ సభకు కల్వకుర్తి మండల నుంచి వందలాదిమంది తరంలి వెళ్లడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పంబాల కర్ణాకర్. కనకం పర్వతలు. బచ్చుల చంద్రశేఖర్.రాము. సామ బంగారయ్య. శేఖర్. కనక సత్యనారాయణ.శ్రీధర్. మనోహర్. బాలస్వామి. అంజయ్య. యాదయ్య. చింత రవి. బాలు. తదితరులు తరలి వెళ్లారు.

## పట్టణ భీమేశ్వర మేదరి సంఘం ఆధ్వర్యంలో రాకేష్ కు సన్మానం



**వేములవాడ డిసెంబర్ 01 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**

వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా నియామకం కాబడ్డ కనికరపు రాకేష్ ను పట్టణ భీమేశ్వర మేదరి సంఘం ఆధ్వర్యంలో శాలువా కప్పి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భీమేశ్వర మేదరి సంఘం అధ్యక్షులు కనికరపు దేవయ్య, ప్రధాన కార్యదర్శి కనికరపు వెంకటేశం, ఉపాధ్యక్షులు కనికరపు అరవింద్, కోశాధికారి కనికరపు తిరుపతి, ప్రచార కార్యదర్శి కనికరపు అనిల్, కనికరపు రాజనర్సు, కనికరపు రాజయ్య, గుల్ల రాజయ్య, కనికరపు లచ్చయ్య, కనికరపు రవి, కనికరపు రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ రాజన్న సేవలో సినీ నటులు



**వేములవాడ డిసెంబర్ 01 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

హీరో శ్రీకాంత్,నటుడు చంద్రకాంత్,నిర్మాత విజయ్ లు వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారిని కార్తిక మాస చివరి ఆదివారం నేపథ్యంలో దర్శించుకున్నట్లు తెలిపారు. కార్తీకమాసం నేపథ్యంలో ఈ మాసం మొత్తం ఉపవాసం ఉన్నట్లు చెప్పారు. వేములవాడ రాజన్నను దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు అనంతరం అర్చకులు ఆశీర్వదించగా. శ్రవణ్ లడ్డు ప్రసాదం అందజేశారు.వారి వెంట ఏ ఈ ఓ జి. అశోక్ , ఆలయ పర్యవేక్షకులు వరి నరసయ్య, సీనియర్ అసిస్టెంట్ ఎడ్ల శివ సాయి, జూనియర్ అసిస్టెంట్, సింహాచారి ఆలయ సిబ్బంది ఉన్నారు.

## అమరవీరుడు పోలీస్ కిష్టన్న విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ



**గజ్వేల్ డిసెంబర్ 01(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కేంద్రంలో ఆదివారం తెలంగాణ అమరవీరుడు పోలీస్ కిష్టన్న వర్ధంతి సందర్భంగా ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పోలీస్ కిష్టన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు అనంతరం పోలీస్ కిష్టన్న విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, మాట్లాడుతూ యువతకు ఆదర్శం పోలీస్ కిష్టన్న తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆత్మబలిదానం చేసిన వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పోలీస్ కిష్టన్న కన్న కలలు తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ సారథ్యంలో నెరవేరడం జరుగుతుందని అన్నారు, అనంతరం నాచారం దేవస్థానం మాజీ చైర్మన్, కొట్టాల యాదగిరి, ముదిరాజ్ సంఘం నాయకుడు శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ అమరవీరుడు పోలీస్ క్రిష్టన్నకు ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘన నివాళి అర్పించడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర ఆకాంక్ష కోసం ప్రాణ త్యాగం చేసిన పోలీస్ కిష్టన్న ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారి ఆత్మబలిదానంతో తెలంగాణ సహకారమైందని, ముదిరాజ్ సంఘం పక్షాన వారికి ఘన నివాళి అర్పించి వారి విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎలక్షన్ రెడ్డి, మడుపు భూమిరెడ్డి, గాడిపల్లి భాస్కర్ సర్దార్ ఖాన్ నక్క రాములు గౌడ్, చిట్కుల శివారెడ్డి, కన్న యాదవ్, కాంగ్రెస్ నాయకులు ముదిరాజ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల వాసి కి డాక్టరేట్




**జగిత్యాల, డిసెంబర్ 1 (మన వార్త ప్రతినిధి సాకేత)**

జగిత్యాల పట్టణానికి చెందిన బొద్దున జమున పీ. హెచ్.డీ పట్టాను అందుకొన్నారు. గణితంలో పి. హెచ్.డి తీసిస్ లో భాగంగా బయో కన్వెర్షన్ ఇన్ పోరస్ స్క్వేర్ క్యావిటీ కంటైన్ గ్రయో టాపిక్ మైక్రో ఆర్గనైజిమ్ ఆండ్ నానో ఫ్లూయడ్ అనే అంశంలో పరిశోధనలను పూర్తి చేశారు. కే. ఎల్ యూనివర్సిటీ పూర్తి చేసిన తీసిస్ తో శనివారం మాజీ రాష్ట్ర పతి రామ్ నాథ్ కోవిధ్, ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అసోసియేట్ వైస్ ఛాన్సలర్ జి. పార్థసారథి చేతుల మీదుగా విజయవాడ లో డాక్టరెట్ పట్టాను అందుకొన్నారు. జమున డాక్టరెట్ పట్టాను అందుకొన్న సందర్భంగా పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## కరీంనగర్ మానేరు రివర్ ఫ్రంట్ కు జగపతిరావు పేరు పెట్టేలా కృషి చేస్తా



**-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదృష్టికి తీసుకెళ్తా..**
**-తన వంతుగా శాయశక్తుల సహకరిస్తా..**
**-జగపతిరావు గొప్ప రాజకీయవేత్త..**
**కరీంనగర్ డిసెంబర్ 01 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**

కాంగ్రెస్ సీనియర్ నేత, ప్రముఖ తెలంగాణ ఉద్యమకారులు, మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ వెలిచాల జగపతిరావు పేదల కోసం నిరంతరం పనిచేశారని, ఆయన పేరును కరీంనగర్ రివర్ ఫ్రంట్ కు పెట్టేలా తన వంతు కృషి చేస్తానని కాంగ్రెస్ సీనియర్ నేత ఎమ్మెల్సీ టీ.జీవన్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోనూ మాట్లాడుతానని పేర్కొన్నారు.ఆదివారం జగిత్యాలలో జీవన్ రెడ్డిని ఆయన నివాసంలో వెలిచాల సాధన సమితి ప్రతినిధులు కలిసి వినతిపత్రం అందజేశారు. కరీంనగర్ లోని మానేర్ రివర్ ఫ్రంట్ కు జగపతిరావు పేరు పెట్టాలని, దీంతోపాటు కరీంనగర్లో జగపతి రావు విగ్రహం ఏర్పాటు చేసేందుకు 20 గుంటల స్థలం కేటాయించాలని కోరారు.కరీంనగర్ లోనే రివర్ ఫ్రంట్ కు జగపతిరావు పేరు పెట్టెలా కృషి చేయాలని దీంతో పాటు ఆయన విగ్రహం ఏర్పాటు చేసేందుకు కరీంనగర్ 20 గుంటల స్థలం కేటాయించేందుకు సహకరించాలని వారు ఎమ్మెల్యేను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. ఈ విషయాన్ని ప్రభుత్వం, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి అమలయ్యేలా చూస్తారని హామీ ఇచ్చారు. జగపతిరావు పేదల కోసం నిరంతరం కష్టపడి పని చేశారని, వారి సమస్యల పరిష్కారానికి జగపతిరావు ప్రత్యేక శ్రద్ధ వహించే వారిని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలోవెలిచాల సాధన సమితి కన్వీనర్ సరిల్ల రతన్ రాజు, కో కన్వీనర్ గండి రాజేశ్వర్, అడ్వైజర్లు దర్శనాల నారాయణ, ఎండీ ఖషిద్, పులి నరసింహారావు, డైరెక్టర్ చిందం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## అమావాస్య అన్నప్రసాద వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం

**గజ్వేల్ డిసెంబర్ 01(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ ఇందిరా పార్క్ చౌరస్తాలో ఆదివారం అమావాస్య అన్నప్రసాద వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో ఆర్యవైశ్య సీనియర్ నాయకులు జగ్గయ్య గారి శ్రీహరి సౌజన్యంతో అమావాస్య అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ, ఆర్యవైశ్య మహాసభ గజ్వేల్ మండల అధ్యక్షులు జగ్గయ్యగారి శేఖర్, తాజా మాజీ సర్పంచ్ రావికంటి చంద్రశేఖర్ మాట్లాడుతూ అన్నదానం మహాదానం అని అమావాస్యనాడు అన్నదానం నిర్వహిస్తే పుణ్యం లభిస్తుందని పురాణాలు చెబుతున్నాయని, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రతి అమావాస్యనాడు అమావాస్య అన్నదానం నిర్వహించడం అభినందనీయమని అన్నారు, ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు సిద్ధి బిక్షపతి, కొమురవెల్లి సుధాకర్, అయిత సత్యనారాయణ, గంగిశెట్టి వెంకటేశం, ఉమేష్, దొంతుల సత్యనారాయణ, మల్యాల భద్రయ్య, రుక్మయ్య, కైలాస ప్రశాంత్, ప్రజలు పాల్గొన్నారు.

### బాలు భద్రరావు అకాల మరణం తెలుసుకొని వారి కుటుంబ సభ్యుల్ని పరామర్శించిన మాజీ మంత్రివర్యులు వనమా వెంకటేశ్వరరావు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ ఒకటి (మన వార్త ప్రతినిధి )**

సుజాతనగర్ మండలం నాయకులు గూడెం మండల కాంగ్రెస్ నాయకులు బాలు భద్ర రావు అకాల మరణ వార్త తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను ప్రమర్శించిన పగాడ సానుభూతి తెలియజేసిన మాజీ మంత్రివర్యులు వనమా వెంకటేశ్వరరావు వనమా పాటుగా కొత్తగూడెం డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య బి ఆర్ ఎస్ నాయకులు చల్ది రవి ఓర్సు ఉపేందర్ మొక్కల నరసింహారావు గుని శ్రీను చల్ల నాగేశ్వరరావు గొలుసుల నరసింహారావు చల్ల శివ వీరబాబు తిరుపతిరావు తదితరులు పాల్గొని నివాళులర్పించినారు.

## ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా జగిత్యాల ఐఎంఏ ఆధ్వర్యంలో ర్యాలీలో పాల్గొన్న జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్




**జగిత్యాల, డిసెంబర్ 1(మన వార్త ప్రతినిధి సాకేత)**

ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా జగిత్యాల ఐఎంఏ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీని ప్రారంభించి ర్యాలీలో పాల్గొన్న జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ.. రకరకాల కారణాల తో ఎయిడ్స్ సోకుతుందని ఎయిడ్స్ రోగులు సాధారణ రోగులే అని,అది అంటువ్యాధి కాదు అని చెప్పారు.సోకిన వారిని సమాజం లో చులకన చేయడం తగదని , మీడియా మిత్రులు ఎయిడ్స్ పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జ్యోతి లక్ష్మణ్, ప్రమోద్,డిప్యూటీ శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి డా. శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి డా.సుధీర్,డా.జైపాల్,వైద్యులు,నర్సింగ్ విద్యార్థులు, ఆశా వర్కర్ లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో గురుకుల బాట కార్యక్రమం



**వేములవాడ డిసెంబర్ 01 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**

బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర హై కమాండ్ పిలుపుమేరకు గురుకుల బడిబాట కార్యక్రమంలో భాగంగా వేములవాడ బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో పట్టణంలోని బీసీ, %ంఉ%, మైనారిటీ, గిరిజన, మహిళ, బాలుర గురుకుల పాఠశాలాల సందర్శణలో భాగంగా పాఠశాల లోపటికి అనుమతి లేకపోవడంతో గేటు బయాటే ఉండి విద్యార్థి నాయకులు.. విద్యార్థులు ఎదుర్కొన్నటువంటి సమస్యలను అధ్యాపక బృందాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగ %దీతీంఱ% గురుకుల బాట సిరిసిల్ల జిల్లా ఇంచార్జి వెంగళ శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే గురుకుల పాఠశాలలో గత 10సంవత్సరాలనుండి కెసిఆర్ నాయకత్వంలో ఎంతో అభివృద్ధి చెందగా రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయినా 11నెలలోనే దాదాపు 800 మంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్తో ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఇందులో ఇప్పటికి 49 మంది మృతి చెందగా 28మంది విద్యార్థులు ఆత్మ హత్య చేసుకోవడం బాధాకరమన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా నాణ్యమైనటువంటి విద్యతోపాటు భోజనాన్ని అందించడం జరిగిందని కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో విద్యార్థులు నాన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇప్పటివరకు ఈ ప్రభుత్వం విద్యా శాఖ మంత్రి గాని సాంఘిక శాఖ మంత్రి ని ఇప్పటి వరకు నియమించలేదని ఇది ఈ ప్రభుత్వనికి విద్యా మీద విద్యార్థుల మీద ఉన్న చిత్త శుద్ధి వాపోయారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు పోతు అనీల్, నాయకులు దుర్శెటి ప్రేమ్ చారీ, పర్వేజ్, మంతే సందీప్, కొమిరే వెంకట సాయి, తుమ్మల దిలీప్, అరుణ్, శంకర్,సాయి తదితరులు పాల్గొన్నారు.

## కేశవపూర్ గ్రామంలో నూతన బూత్ కమిటీ...



**-ఎల్కతుర్తి మండల అధ్యక్షులు కుడితాడి చిరంజీవి ఆధ్వర్యంలోబూత్ కమిటీ...**
**ఎల్కతుర్తి డిసెంబర్ 01(మన వార్త ప్రతినిధి అడ్డూరి అనిల్ )**

రాష్ట పార్టీ పిలుపు మేరకు ఈరోజు ఎల్కతుర్తి మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు కుడుతాడి చిరంజీవి అధ్వర్యంలో ఎల్కతుర్తి మండలంలోని కేశవ పూర్ గ్రామంలో 302, 303, 304 బుతులకు సంబంధించిన బూత్ కమిటీలు వేయడం జరిగింది,, ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని ప్రతి బుతులో పార్టీకి సంబంధించి వంద సభ్యత్వాలు పూర్తి చేయాలని అలా పూర్తి చేసిన బుతులకు మాత్రమే బూత్ కమిటీలు వేయడం జరుగుతుంది అని అన్నారు, ప్రతి ఒక్కరూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు,, ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పల్లెపాటి మధుకర్, కేశవ పూర్ గ్రామ శక్తి కేంద్ర ఎన్నికల ఇంఛార్జి డాక్టర్ దేవేందర్ రెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షులు పోలు కోటేశ్వర్, అంబీరు శ్రీనివాస్, మండల పార్టీ కార్యదర్శి గణేష్ శ్రీనివాస్, జెల్ల రాజు, తుర్పాటి పరమేశ్వర్, పోలు నరేష్, తుర్పాటి కనకయ్య, మద్ది రాములు, మల్లికార్జున్, మోహన్, మస్తాన్, రజినీకాంత్ ఇంకా తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ జిల్లా కమిటీకి శుభాకాంక్షలు..



**-దండిగారి సతీష్.**

**జమ్మికుంట, డిసెంబర్ 01( మన వార్త):**
సిపిఎం పార్టీ జిల్లా కమిటీకి జమ్మికుంట పట్టణ సిపిఎం పార్టి కార్యదర్శి దండిగారి సతీష్ శుభాకాంక్షలు తెలిపారు.నవంబర్ 29,30 తేదీలలో కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరిగిన సిపిఎం పార్టీ పదవ జిల్లా మహాసభలలో రెండవసారి ఏకగ్రీవంగా, జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన మిల్కూరి వాసుదేవ రెడ్డి తో పాటు జిల్లా కమిటీ సభ్యులుగా, ఎన్నిక కైన అశోక్, కొప్పుల శంకర్ లకు సిపిఎం పార్టీ జమ్మికుంట పట్టణ శాఖ కార్యదర్శి దండిగారి సతీష్ శుభాకాంక్షలు తెలిపారు.జిల్లాలో ప్రజా సమస్యలపై నిరంతరం, పోరాటాలు చేస్తూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా కార్మిక,రైతు వ్యతిరేక విధానాలపై, నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ ప్రభుత్వాల దృష్టికి తీసుకెళుతున్న భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) జిల్లా మహాసభలలో తీసుకున్న కర్తవ్యాలను, ముందుకు తీసుకెళ్తామని, రానున్న రోజుల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు చేసే అంతవరకు బలమైన ప్రజా పోరాటాల ద్వారా నిర్వహిస్తామని అలాగే జమ్మికుంట పట్టణంలో 30 వార్డులలో, రోడ్లు డ్రైనేజీ, సమస్యలు పరిష్కారం చేయాలని, పట్టణంలో పందులు,కోతుల బెడద విపరీతంగా ఉందని, మరోపక్క వీధి కుక్కలు సంచరిస్తున్నాయని, వీటి సమస్యలను పరిష్కరించాలని, సిపిఎం పార్టీ పట్టణ శాఖ కార్యదర్శి దండిగారి సతీష్ డిమాండ్ చేశారు.

## జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ మీడియా కన్వీనర్ గా కొత్త ప్రకాశ్



**కరీంనగర్ డిసెంబర్ 01 ( మన వార్త ప్రతినిధి దెబ్బటి ప్రవీణ్ )**
కరీంనగర్ జిల్లా లీగల్ సెల్ మీడియా కన్వీనర్ గా కొత్త ప్రకాశ్ ను నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ ఆదివారము ఉత్తర్వులు జారీ చేశారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కి తన వంతు కృషి చేస్తానని, తన నియామకానికి సహకరించిన రాష్ట్ర కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ కల్లే పెల్లి లక్ష్మయ్య, కాంగ్రెస్ భాద్యులు భూక్య రజనీష్, ఆర్ దేవేందర్ రెడ్డి, శ్రీరాముల కిషన్ , ఆర్ ప్రభాకర్, పంజల కుమార స్వామి లకు ఈ సంధర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ప్రకాశ్ నియామకంలో పట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఫివి రాజ్ కుమార్, సీనియర్ న్యాయవాదులు జనార్దన్ గౌడ్, డివి రమణ, శ్రీనివాస్ గౌడ్, విలాస్ రావ్, పర్శరాములు, అభినందలు తెలిపారు.

## బైక్ ర్యాలిని విజయవంతం చేయాలి..



**జమ్మికుంట, డిసెంబర్ 01( మన వార్త ప్రతినిధి):**
తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాక్షస పాలన కొనసాగుతుందని, పేద ప్రజలకు న్యాయం చేసే ఏ ఒక్క పని కూడా చేయకుండా గత ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అమలు చేయకుండా, రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం ని గద్దె దించాలని బిజెపి పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో బైక్ ర్యాలీ మరియు బహిరంగ సభలు నిర్వహిస్తున్నామని బీ జె పి నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఈనెల 3న ఉదయం వీణవంక మండలం మామిడాలపెల్లి గ్రామం నుండి జమ్మికుంట మండలంలోని జగ్గయ్యపల్లి, మాచినపల్లి, కోరపెల్లి, బిజిగిరిషరీఫ్, నాగంపేట నుండి ఇల్లంతకుంట మండలం ప్రవేశిస్తుందని తెలిపారు. ఈ బైక్ ర్యాలీలో బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సభ్యత జమ్మికుంట మండల ఇంచార్జ్ ఆకుల రాజేందర్, మాజీ జెడ్పిటిసి శ్రీరామ్ శ్యామ్, మండల ప్రధాన కార్యదర్శి పుల్లూరు ఈశ్వర్, ఓబిసి మోర్చా మండల అధ్యక్షుడు రమేష్ యాదవ్, శక్తి కేంద్ర ఇన్చార్జ్ గాజుల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ మీడియా కన్వీనర్ గా కొత్త ప్రకాశ్



**జమ్మికుంట, డిసెంబర్ 01( మన వార్త ప్రతినిధి):**
కరీంనగర్ జిల్లా లీగల్ సెల్ మీడియా కన్వీనర్ గా కొత్త ప్రకాశ్ ను నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ ఆదివారము ఉత్తర్వులు జారీ చేశారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కి తన వంతు కృషి చేస్తానని, తన నియామకానికి సహకరించిన రాష్ట్ర కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ కల్లే పెల్లి లక్ష్మయ్య, కాంగ్రెస్ భాద్యులు భూక్య రజనీష్, ఆర్ దేవేందర్ రెడ్డి, శ్రీరాముల కిషన్ , ఆర్ ప్రభాకర్, పంజల కుమార స్వామి లకు ఈ సంధర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ప్రకాశ్ నియామకంలో పట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఫివి రాజ్ కుమార్, సీనియర్ న్యాయవాదులు జనార్దన్ గౌడ్, డివి రమణ, శ్రీనివాస్ గౌడ్, విలాస్ రావ్, పర్శరాములు, అభినందలు తెలిపారు.

## దైవ కార్యక్రమాల నిర్వహణ ఒక పుణ్య కార్యం వైభవంగా అయ్యప్ప మహా పడిపూజ



**డిసెంబరు 01 మన వార్త ప్రతినిధి**
కద్తాల మండలంలోమహా పడిపూజకు ముఖ్య అతిథిగా హాజరైన డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా, కద్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ స్వామియే శరణం అయ్యప్ప.. శరణం అయ్యప్ప శరణు ఘోష మధ్య అయ్యప్ప స్వామి మహా పడిపూజ.. పది నెట్టెంబడి పూజలు వైభవంగా భక్తిశ్రద్ధలతో అయ్యప్ప మాల ధారణ స్వాములు జరుపుకున్నారు. ఈ సందర్భంగా రాఘవేందర్ స్వామి, రావిచేడు మాజీ ఎంపీటీసీ యాదయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా,కద్తాల మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ హాజరయ్యారుఈ సందర్భంగా కేరళకు చెందిన చంద్రమోహన్ నాయర్. లక్ష్మారెడ్డి ల ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అయ్యప్ప మాల ధరించిన స్వాములు, పూజలు చేశారు.ఈ సందర్భంగావారు మాట్లాడుతూ ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు.దైవ కార్యక్రమాల నిర్వహణ ఒక పుణ్యకార్యం లాంటిదని ప్రతి మానవుడు భూమి మీద చేసిన చిన్న చిన్న పాపాలకు ప్రాయశ్చిత్తంగా 41 రోజులపాటు అయ్యప్ప స్వామి మాల ధరించి భక్తిశ్రద్ధలతో అయ్యప్పను కొలిచి తన పాపాలకు విముక్తి పొందాలని సూచించారు.ఈ పది నెట్టెంబడి పూజలకు చుట్టుపక్కల ప్రాంతాల నుండి అయ్యప్ప మాలదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అయ్యప్ప స్వామి అభిషేకం మరియు మహా పడిపూజ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. అయ్యప్ప నామస్మరణతో,భజన సంకీర్తనలతో పూజా ప్రాంగణం మార్మోగింది. భక్తి భావాల పెంపుతోనే సమాజంలో శాంతి,సామరస్యాలువెల్లువెరిస్తాయని అన్నారు. దైవ కార్యక్రమాల నిర్వహణ ఒక పుణ్య కార్యమని, అత్యంత భక్తి శ్రద్ధలతో కార్యక్రమాలు నిర్వహించిన భక్తులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.పూజా కార్యక్రమాల అనంతరం నిర్వాహకులు ఏర్పాటు చేసిన బిక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ శ్రీనివాస్, అయ్యప్పలు, మాజీ ప్రజా ప్రతినిధులు గోపాల్, విఠలయ్య, సాయిలు, బాలకృష్ణ, వెంకటయ్య, భూపతి, నాని, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మానసిక ఉల్లాసానికి,దేహదారుడ్యానికి క్రీడలు దోహదం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్



**-సీఎం కప్ పోటీల ప్రారంభోత్సవాల్లో కలెక్టర్ సందీప్ కుమార్..**
**-ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా 2కె రన్ నిర్వహించిన జిల్లా కలెక్టర్..**

**రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ -1 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**
క్రీడలు మానసిక ఉల్లాసానికి, దేహదారుడ్యానికి దోహద పడతాయని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. ప్రజా పాలన ఏడాది అయిన సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా విజయోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మొదటి రోజు సీఎం కప్ పోటీల సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఆదివారం 2కే రన్ పోటీలు నిర్వహించగా, ముఖ్య అతిథిగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరై జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిరిసిల్ల అంబేద్కర్ చౌక్ నుంచి బతుకమ్మ ఘాట్ దాకా 2కే రన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అధికారులు విద్యార్థులు యువతతో కలిసి ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడుస్తున్న నేపథ్యంలో డిసెంబర్ 1 నుంచి డిసెంబర్ 9 వరకు ప్రజా పాలన- ప్రజా విజయోత్సవాల వేడుకలను ప్రభుత్వం పండగ వాతావరణం లో ఘనంగా నిర్వహిస్తుందని, ఇందులో భాగంగా సిరిసిల్ల జిల్లాలో 2 కే రన్ నిర్వహించామని అన్నారు.2కే రన్ లో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులను, యువతను కలెక్టర్ అభినందించారు.విద్యార్థులు, యువత చదువుతోపాటు, ప్రతి రోజూ కొంత సమయాన్ని క్రీడలకు కేటాయించాలని పిలుపు నిచ్చారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని క్రీడాకారుల ప్రతిభను వెలుగులోకి తీసుకువచ్చేందుకు, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనేలా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తున్నదని తెలిపారు. క్రీడాకారులు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో డీ.ఈ.ఓ. రమేష్ కుమార్, డీ.వై.ఎస్.ఓ. రాందాస్, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ లావణ్య, పీ.డీలు, పీ.ఈ.టీ.లు, వాలీ బాల్ అకాడమీ క్రీడాకారులు,యువతీ యువకులు , ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు, మహిళా సంఘాలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 4న ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల సాంస్కృతిక కార్యక్రమం నిర్వహణ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్



**రాజన్న సిరిసిల్ల జిల్లా,డిసెంబర్-1 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**
సిరిసిల్ల పట్టణంలో డిసెంబర్ 4న ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా ప్రొఫెసర్ అలేఖ్య పుంజుల, చైర్పర్సన్ తెలంగాణ సంగీతా నాటక ఆకాడమీ హైదరాబాద్ వారి ఆధ్వర్యం లో నిర్వహించు "జయ జయహే ప్రజా పాలన" సాంస్కృతిక కార్యక్రమాలు. నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తవుతున్న నేపథ్యంలో ప్రజాపాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుందని, ఇందులో భాగంగా డిసెంబర్ 4న ప్రొఫెసర్ అలేఖ్య పుంజుల, చైర్పర్సన్ తెలంగాణ సంగీతా నాటక ఆకాడమీ హైదరాబాద్ వారి కళా బృందం సారథ్యంలో సిరిసిల్ల ప్రాంతానికి విచ్చేసి వివిధ కళా రూపాలలో ప్రభుత్వ కార్యక్రమాలు, గత సంవత్సర కాలంలో సాధించిన విజయాలను తెలుపుతూ కళా ప్రదర్శనలు చేయడం జరుగుతుందని అన్నారు.సిరిసిల్ల పట్టణం కొత్త బస్టాండ్ సమీపంలోనీ డా. సి నారాయణ రెడ్డి కళాక్షేత్రం లో డిసెంబర్ 4 న సా.6.00 గంటలకు ప్రజా పాలన విజయోత్సవాల కార్యక్రమం నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు జరుగుతున్నాయని, ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు హాజరవుతారని, యువతీ యువకులు, ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

## హైకోర్టు ద్వార సాధించుకున్న విశ్వబ్రాహ్మణ(విశ్వకర్మ) హక్కులు....



**-సమగ్ర కుటుంబ సర్వేలో విశ్వబ్రాహ్మణ (విశ్వకర్మ) కులంగా గుర్తించాలని ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం....**
**-హర్షం వ్యక్తం చేస్తున్న విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు పొలస నరేందర్....**

**వేములవాడ డిసెంబర్ 01 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో విశ్వబ్రాహ్మణ (విశ్వకర్మ)కులం బదులుగా, విశ్వబ్రాహ్మణ (విశ్వకర్మ) కులవృత్తులు కమ్మరి, వడ్రంగి, కంచరి, శిల్పి, కంసాలి వృత్తులను సర్వే ఫార్మెట్ కాలం నెంబర్ 75,76,77,78,79, కాలాలలో చూపించారు.ఇలా కులాన్ని 5 కులవృత్తులుగా చూపించడం వలన విశ్వబ్రాహ్మణ (విశ్వకర్మ) ల జనాభా తగ్గి, విశ్వబ్రాహ్మణ (విశ్వకర్మ)లు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా, విద్య, ఉపాధి పరంగా మరియు ఇతరత్రా అవకాశాలు కోల్పోయి తీవ్ర నష్టం జరుగుతుందని, సమగ్ర కుటుంబ సర్వే ఫార్మెట్ ను సవరించాలని, రాష్ట్రం లోని 33 జిల్లాల కలెక్టర్లకు, బీసీ కమీషన్ కమిటీకి, బీసీ మంత్రివర్యులకు మరియు రాష్ట్ర ప్రభుత్వం కు ఎన్ని వినతి పత్రాలు సమర్పించినప్పటికి స్పందించక పోవడంతో,రాష్ట్ర హైకోర్టు ను విశ్వబ్రాహ్మణ (విశ్వకర్మ) సంఘం పక్షాన హైకోర్టును ఆశ్రహించారు.హైకోర్టు క్షుణ్ణంగా అధ్యయనం చేసి,సమగ్ర కుటుంబ సర్వేలో విశ్వబ్రాహ్మణ(విశ్వకర్మ)కులం బదులుగా చూపిన 5 కుల వృత్తులను,ఒకే విశ్వబ్రాహ్మణ(విశ్వకర్మ) కులంగా గుర్తించాలని హైకోర్టు నిర్ణహించి, రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్పునిచ్చింది.దీనిపై సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు పోలస నరేందర్ హర్షం వ్యక్తం చేశారు

## ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిత్యం కృషి చేస్తా ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్



**జగిత్యాల, డిసెంబర్ 1 (మన వార్త ప్రతినిధి సాకేత)**
జగిత్యాల పట్టణంలో 7 వ వార్డులో 10 లక్షలతో అభివృద్ధి పనులు చేపెట్టారు జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ . ఎమ్మెల్యే మరియు మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ సి సి రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేసారు.గెలిపించిన ప్రజలకు అభివృద్ధి తో రుణం తీర్చుకుంటానని,ప్రజల అభీష్టం మేరకు వార్డు అభివృద్ధి కి కృషి చేస్తానని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు.5 ఏండ్ల లో ప్రతి వార్డుకు దాదాపు 2 కోట్ల వరకు నిదులు మంజూరు చేయటం జరిగిందని,అభివృద్ధి నిరంతర ప్రక్రియ అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, కమిషనర్ చిరంజీవి, స్థానిక కౌన్సిలర్ రేణుక మొగిలి, కొరగాని ప్రేమలత సత్యం ,కో-ఆప్షన్ సభ్యులు శ్రీనివాస్ ,పట్టణ వార్డు నాయకులు ,కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి...



**-జిల్లా సిఐటియు డిమాండ్...**

**బోయినపల్లి డిసెంబర్ 01 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**
రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండలం విలాసాగర్ గ్రామంలో పత్రిక సమావేశం సందర్భంగా భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరించాలని జిల్లా సిఐటియు డిమాండ్ చేయడం జరుగుతుంది. అలాగే లేబర్ వెల్ఫర్ బోర్డ్ సైటు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తేవాలని విజ్ఞప్తి చేయడం జరుగుతుంది.డిమాండ్లు. ఇప్పుడున్న పెళ్లి స్కీము,30000, రూపాయలను లక్ష రూపాయలకు పెంచాలి. కాన్పు డబ్బులు, 30000, రూపాయల నుంచి లక్ష రూపాయలకు పెంచాలి. భవననిర్మాణ కార్మికుడు సాధారణంగా చనిపోతే ఇచ్చే లక్ష 30 వేల రూపాయలు ఏదైతే ఉందో, అది ఐదు లక్షల రూపాయలకు పెంచాలి. భవన నిర్మాణ కార్మికుడు దురదృష్టవసాతు యాక్సిడెంట్లో చనిపోతే ఇచ్చే ఆరు లక్షల స్కీం ఏదైతే ఉందో, అది పది లక్షలకు పెంచాలి.భవన నిర్మాణ రంగంలో పని చేస్తున్నటువంటి కార్మికులకు ఇండ్లు లేని వారు ఎవరైతే ఉన్నారో వారిని గుర్తించి ఇందిరమ్మ పథకం కింద ఇండ్లు నిర్మించివ్వాలి. భవన నిర్మాణ కార్మికులకు ఆరోగ్య భద్రత కార్డులు అందించాలి. ఈ కార్యక్రమంలో జిల్లా సిఐటియు భవన నిర్మాణ సంఘం సహాయ కార్యదర్శి గురిజాల శ్రీధర్, మరియు భవనిర్మాణ అధ్యక్షులు మల్లేశం, బొడ్డు శంకర్, సుంక పాక దేవయ్య, దుమల రమేష్, సుంకా పాక విక్రమ్, గజ్జెల రాజు. తదితరులు పాల్గొన్నారు.

## మాల సింహ గర్జనకు భారీగా తరలి వెళ్ళిన మాలలు




**జహీరాబాద్, డిసెంబర్ 1 (మన వార్తా):** మాల సింహగర్జన సభకు మాల సామాజిక వర్గం భారీగా తరలి వెళ్లారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరం పరేడ్ గ్రౌండులో డిసెంబర్ 1 ఆదివారం నాడు జరిగే మాల సింహగర్జన కు జహీరాబాద్ నియోజకవర్గం లోని ప్రతి గ్రామం నుండి మాల యువకులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, విద్యార్థులు భారీగా బయలు దేరి వెళ్లారు. ఈ సందర్భంగా పలువురు మాల నాయకులు మాట్లాడుతూ మాల సింహగర్జన సభ కేవలం మాల సామాజిక వర్గం ఆత్మ గౌరవం కొరకే సభ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. మాల సింహగర్జన సభ ఏ కులానికి వ్యతిరేకం కాదని అన్నారు. రాష్ట్రంలో మాలలు ఎక్కువ లేరని, రిజర్వేషన్ తగ్గించే ప్రయత్నం చేస్తున్నారని, దళితులకు రాజ్యాంగం కల్పించిన హక్కులను నిర్వీర్యం చేయడానికి కుట్ర జరుగుతుందని, తమ న్యాయమైన హక్కులను కాపాడుకోవడం కొరకే మాల సింహగర్జన నిర్వహిస్తున్నామని అన్నారు.

# క్రీడలు అంటే నాకు ప్రాణం..



**-క్రీడాకారులకు బహుమతులు ప్రధానం...**

**-హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి...**

**హుజురాబాద్, డిసెంబర్01( మన వార్త ప్రతినిధి):** హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఆదివారం జరిగిన 68వ రాష్ట్రస్థాయి హాకీ క్రీడోత్సవాల్లో ముఖ్యఅతిథిగా హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పాల్గొని క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. క్రీడాకారులు తనకు గుండెకాయ అని చెప్పారు. రాష్ట్రంలో క్రీడా అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన కృషిని గుర్తుచేశారు.క్రీడాకారుల కోసం మినీ స్టేడియం నిర్మాణానికి 10 కోట్ల రూపాయలను తీసుకువచ్చాను. అప్పట్లో టెండర్ పూర్తి చేసి, అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాం. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ పనులను అడ్డుకుందని ఆరోపించారు. క్రీడాకారుల కలలను అడ్డుకునే ఆ చర్యలను సహించమని ఆగ్రహం వ్యక్తం చేశారు.తనమీద కోపం ఉంటే జైలులో పెట్టాలి కానీ పేదవాడి జోలికి వస్తే సహించబోమని హెచ్చరించారు. హైడ్రా పేరుతో పేదల ఇళ్లను కూలగొట్టే పనులు చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని అధికారులు, కాంగ్రెస్ నేతలను ఉద్దేశించి చెప్పారు.గ్రౌండ్ అభివృద్ధికి 10 కోట్లను మెం తీసుకొచ్చాము అని ఒక జోకర్ 10 లక్షలు ఇచ్చామని గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు.గ్రౌండ్ అభివృద్ధికి కేటాయించింది 10 లక్షలు కాదని 10 కోట్లని గుర్తించాలని అన్నారు.బీఆర్ఎస్ హయాంలో మినీ స్టేడియం కోసం పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేశాం. ఇప్పుడు అభివృద్ధిని అడ్డుకోవడం ప్రజల కలలను దెబ్బతీసే చర్యలుగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ మట్టి మైదానంలో నేను చిన్ననాటినుంచే ఆటలు ఆడాను. మీలో ప్రతి క్రీడాకారుడు ఎదగాలని, దేశానికి గౌరవం తీసుకురావాలని కోరుకుంటున్నానని అన్నారు. హాకీ జాతీయ క్రీడగా నిలిచిపోవాలి, ఒలింపిక్స్‌లో మెడల్ సాధించే స్థాయికి మన క్రీడాకారులు ఎదగాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ ,మాజి ఎస్సి కార్పొరేషన్ చెర్మెన్ బండ శ్రీనివాస్, మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక శ్రీనివాస్, కౌన్సిలర్లు ,హాకీ కోచ్‌లు, క్రీడాకారులు, పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు.

# మాదిగలను నిర్లక్ష్యం చెయ్యొద్దు



**-ఎంఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శెనిగారపు మురళికృష్ణ..**

లక్షెట్టిపేట (మన వార్త రిపోర్టర్ మధు చారి)మాదిగలను తెలంగాణలోని కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యం చేస్తుందని, మేమెంత మందిమో మాకంత వాటా దక్కాల్సిందేనని, ఏబీసీడీ వర్గీకరణ తర్వాతే ఉద్యోగాలు భర్తీ చేయాలని ఎంఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శెనిగారపు మురళికృష్ణ డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని విశ్రాంతి భవనంలో ఎంఆర్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అయన మాట్లాడుతూ.. ఈ నెల 5న ఎంఆర్పీఎస్ పట్టణ, మండల కమిటీలు వేస్తున్నామని, సీనియర్ నాయకులు, ఎంఆర్పీఎస్ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఏబీసీడీ వర్గీకరణ ద్వారానే మాదిగ ఉపకులాలకు న్యాయం జరుగుతుందన్నారు. మా వాటాను మేమడుగుతుంటే కొంతమంది ఎందుకు గగ్గోలు పెడుతున్నారో అర్థం కావడం లేదన్నారు. సమ న్యాయం కావాలనే సుప్రీం కోర్టు ఏబీసీడీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని, సుప్రీం కోర్టు తీర్పును అందరు గౌరవించాలన్నారు. తెలంగాణ సర్కార్ ఏబీసీడీ వర్గీకరణ అమలు చేయకపోతే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని అయన హెచ్చరించారు. రాబోయే రోజుల్లో జరగబోయే ఉద్యమాలకు మాదిగ – మాదిగ ఉపకులాలు పెద్ద ఎత్తున పాల్గొనాలని అయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ జిల్లా నాయకులు చిప్పకుర్తి నారాయణ, కల్లేపల్లి విక్రం, తోటపల్లి మహేందర్, బెడిగం రాజశేఖర్, కమటం ప్రవీణ్, దర్శనాల నవీన్, బడుగు రాజేష్, బోనగిరి దుర్గా ప్రసాద్, బోనగిరి మహేష్, రేగుంట సుధాకర్, అల్లంపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# లక్షెటిపేటలో సింహాగర్జనకు తరలిన మాలలు




**లక్షెట్టిపేట(మన వార్త రిపోర్టర్ మధు చారి)** సబ్బండ వర్గాల ఐక్యత కోసమే మాలల సింహగర్జన సభ అని మండల జేఏసీ కన్వీనర్ తోగరు కాంతయ్య అన్నారు. ఆదివారం మండలంలోని వివిధ గ్రామాల నుండి మాలలు హలో మాల చలో హైదరాబాద్ సభకు వందలాదిగా వెళు తున్న బస్సులను అయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా ఉండడం కోసమే సభకు తరలి వెళ్తున్నామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విభజించి పాలించే విధానాన్ని తీసుకొస్తుందన్నారు. వర్గీకరణ వద్దని, కలిసి ఉంటే ముద్దని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు మండల ప్రధాన కార్యదర్శి బైరం లింగన్న, తొగరు రాజు, తొగరు ప్రసాద్, అలుగునూరి నరేష్, కోడి సూరయ్య, నంది తిరుపతి, బైరం విజయ్ , దాసరి సురేష్ , డానియల్, కోడి రత్నయ్య, కండె మొగిలి తదితరులు పాల్గొన్నారు.

# అభయ హస్తం మిత్ర బృందం ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ



**గజ్వేల్ డిసెంబర్ 01(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కేంద్రంలో ఆదివారం అభయ హస్తం మిత్ర బృందం గౌరవ అధ్యక్షులు నంగునూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో నిరుపేద మహిళలకు దుప్పట్లు, చీరలు, పంపిణీ చేశారు ఈ సందర్భంగా నంగునూరి సత్యనారాయణ మాట్లాడుతూ అమావాస్య నాడు నిరుపేదలకు దానం ఏదైనా వస్తువు దానం చేసిన అన్నదానం చేసిన పుణ్యం లభిస్తుందని అభయహస్తం మిత్ర బృందం ఆధ్వర్యంలో నిరుపేదలకు దుప్పట్లు చీరలు పంపిణీ చేయడం జరిగిందని ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో గజ్వేల్ కిరాణా అసోసియేషన్ అధ్యక్షులు సిద్ధి బిక్షపతి, ఇటిక్యాల తాజా మాజీ సర్పంచ్ రావికంటి చంద్రశేఖర్, ఆర్యవైశ్య మహాసభ గజ్వేల్ మండల యువజన విభాగం అధ్యక్షులు గౌరీ శంకర్, సీనియర్ నాయకులు భద్రయ్య, గంగిశెట్టి వెంకటేశం, దొంతుల సత్యనారాయణ, కైలాస ప్రశాంత్, ఆర్యవైశ్య సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తైక్వాండో గ్రేడింగ్ టెస్ట్ విజేతలకు బెల్టులు సర్టిఫికెట్లు అందజేసిన ఏ ఎస్పీ శేషాద్రిని రెడ్డి



**వేములవాడ డిసెంబర్ 01 ( మనవార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

వేములవాడ,: కరాటే, తైక్వాండో మాస్టర్ అబ్దుల్ మన్నన్ ఆధ్వర్యంలో వివిద పాఠశాలలో శిక్షణ పొందుతున్న విద్యార్థులకు తైక్వాండో కరాటే గ్రేడింగ్ టెస్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. సుమారు 70 మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని, పలు రకాల బెల్ట్స్ సాధించారు. వారికి ఆదివారం వేములవాడ ఏ ఎస్పీ శేషాద్రిని రెడ్డి బెల్టులు, సర్టిఫికెట్లతోపాటు ఇటీవల జరిగిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో వివిధ విభాగాల్లో గెలుపు పొందిన వారికి మెడల్స్, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఏ ఎస్పీ శేషాద్రిని రెడ్డి మాట్లాడుతూ కరాటే, తైక్వాండో నేర్చుకోవడం వల్ల పిల్లలు శారీరకంగా మానసికంగా దృఢంగా వుంటారని అన్నారు. అమ్మాయిలు తమను తాము రక్షించుకోవడానికి తైక్వాండో,కరాటే ఎంతగానో ఉపయోగ పడుతుంది అన్నారు. అలాగే తైక్వాండో, కరాటే కు ప్రోస్సహిస్తున్న తల్లితండ్రులను అభినందించారు. పిల్లలకి తైక్వాండొ,కరాటే శిక్షణ ఇప్పిస్తున్న వివిధ ప్రవేట్ స్కూల్ యాజమాన్యల కు అభినందించారు. తైక్వాండో గ్రేడింగ్ టెస్ట్ లో వివిధ బెల్టు సాధించిన విద్యార్థులకు తైక్వాండో అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన ప్రవీణ్ కుమార్ అభినందించారు.ఈ కార్యక్రమంలో కరాటే ఇన్స్ట్రక్టర్లు కనికరపు రాజశేఖర్, అర్జున్ సింగ్ పాల్గొన్నారు.

# రైతులకు పూర్తి స్థాయిలో ఋణ మాఫీ చేసి రైతు పండుగలు చేయాలి



**డిసెంబరు 01 మన వార్త ప్రతినిధి**

**-బీఆర్ఎస్ జిల్లా నాయకుడు, సింగిల్ విండో డైరెక్టర్ శేఖర్..**

వెల్దండ మండల కేంద్రంలో జరిగిన ప్రెస్ మీట్ లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రైతులు ఏ మాత్రం సంతోషంగా లేరని అలాంటప్పుడు రైతు పండుగలు ఎందుకు జరుపుకుంటున్నారో చెప్పాలని బీఆర్ఎస్ జిల్లా నాయకులు, సింగిల్ విండో డైరెక్టర్, మాజీ సర్పంచ్ శేఖర్ ముదిరాజ్ అన్నారు.ఆదివారం వెల్దండ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులను మోసగించినందుకే రైతు పండుగలు చేసుకుంటున్నారా అని ఆయన ప్రశ్నించారు.. రైతుకు ఎకరానికి 15000 ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రైతుబంధు ఇవ్వకుండా మోసం చేస్తుందని ఆరోపించారు.. రేషన్ కార్డు, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ పేర్లు చెప్పి రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయలేదని ఆరోపించారు.. 6 గ్యారంటీ ల పేరుతో అధికారులకు వచ్చిన కాంగ్రెస్ ప్రజలను పూర్తిగా మోసగించిందని ఆరోపించారు.. గత కెసిఆర్ ప్రభుత్వ హయాంలో పదేళ్ల రైతులు ఎంతో సంతోషాలతో ఉన్నారని గుర్తు చేశారు.. కాంగ్రెస్ ఏడాది పాలనలో రైతులు విస్తుపోయారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ నరసింహ ముదిరాజ్, బీఆర్ఎస్ మండల నాయకులు ఈడుదులపల్లి శ్రీను, ప్రసాద్, రామచంద్రయ్య గౌడ్, శ్రీను, రామచందర్ తదితరులు ఉన్నారు.

# మాల సింహగర్జనకు భారీగా తరలి వెళ్ళిన మాలలు




**ఇల్లంతకుంట డిసెంబర్: 01 ( మన వార్తా ప్రతినిధి బొంగోని రాజు)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని అన్ని గ్రామాల మాలమహానాడు సంఘ సభ్యులు ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహిస్తున్న మాలల సింహగర్జనకు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు.ముందుగా ముస్కానిపేట గ్రామం నుండి ఇల్లంతకుంట వరకు భారీ ర్యాలీగా వెళ్లి,డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మండల మాల మహనాడు అధ్యక్షులు ఎలుక రామస్వామి,మాట్లాడుతూ ఎస్సి వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని అన్నారు.మాలలకు రిజర్వేషన్లు దక్కకుండా చేస్తున్న కుట్ర అని,మాలల మంచితనాన్ని ఆసరాగా చేసుకుని రిజర్వేషన్లు చేయాలని కుట్ర చేస్తున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే రిజర్వేషన్లు చేయకుండా చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల నుండి మాల యువకులు,ఉద్యోగులు,నిరుద్యోగులు,విద్యార్థులు,మాలమహనాడు సంఘ సభ్యులు భారీగా పాల్గొన్నారు.

# పేకాట స్థావరం పై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ మరియు గజ్వేల్ పోలీసుల దాడి



**గజ్వేల్ డిసెంబర్ 01 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

గజ్వేల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రిమ్మనగూడ గ్రామంలోని నల్ల రాము ఇంటిలో కొంతమంది వ్యక్తులు కలసి పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, గజ్వేల్ పోలీసులు వెళ్లి రైడ్ చేయగా 05 గురుని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 28,700/- వేల రూపాయలు, 05 మొబైల్ ఫోన్లు, స్వాధీనం చేసుకున్నారు,గజ్వేల్ పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు. పేకాట ఆడిన వారి వివరాలు నల్ల రాము తండ్రి సాంబశివరావు,నల్ల బాపూరావు తండ్రి రాములు, బాచిని కృష్ణ తండ్రి కోటేశ్వరరావు,ఆబ్బెందా బీరప్ప తండ్రి ఎర్రప్ప,నల్ల శ్రీనివాస్ తండ్రి వెంకటేశ్వర్లు అందరి నివాసం రిమ్మనగూడ, మండలం గజ్వేల్ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు, గజ్వేల్ పోలీసులు మాట్లాడుతూ గ్రామాలలో, పట్టణాలలో ఫామ్ హౌస్ లలో, ఇళ్ళల్లో పేకాట, బహిరంగ ప్రదేశంలో జూదం మరే ఇతర చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే లేదా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.కమిషనర్ కార్యాలయం నుండి జారీ చేయనైనది.

# మాల సింహగర్జనకు తరలి వెళ్లిన నాయకులు



**శాయంపేట మనవార్త (డిసెంబర్ 1)**

హైదరాబాదులో తెలంగాణ మాల మహానాడు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జరిగే మాల సింహగర్జనకు శాయంపేట మండలం నుండి దాదాపు 300 మంది వివిధ గ్రామాల నుండి తరలి వెళ్లారు.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగ ఫలాలు అందరికీ అందే విధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించినట్లు తెలిపారు.కొంతమంది నాయకులు మాలలు మనువాదులంటూ రకరకాల మాటలతో అవమానపరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వారి మాటలను తిప్పి కొట్టడానికి మాలల సత్తా చాటడానికి చలో హైదరాబాద్ వెళ్తున్నట్టు తెలిపారు. ఐకమత్యంగా ఉన్న ఎస్సీలను విడగొట్టడానికి కుట్ర జరుగుతున్నదని అన్నారు.

# ఎల్.బి.నగర్ రన్నర్స్ వార్షికోత్సవ రన్ హాఫ్ మారథాన్ వాల్ పోస్టర్ ఆవిష్కరణ




**తెలంగాణస్టేట్ఇన్చార్జి,భాస్కర్ చారి,డిసెంబర్1,మనవార్త.**

యునిసెంట్ స్కూల్,వనస్థలి హిల్స్, నాగోల్ లో ఏస్ బిల్డర్స్ మరియు హైదరాబాద్ రన్నర్స్ అధ్యక్షులు రాజేష్ వేచా ఆధ్వర్యంలో డిసెంబర్ 29న ఎల్.బి.నగర్ రన్నర్స్ వార్షికోత్సవ రన్ ఏస్ బిల్డర్స్ ఈస్ట్ హైదరాబాద్ హాఫ్ మారథాన్ జరిగే హాఫ్ మారథాన్ వాల్ పోస్టర్ ను డా.వరద రాజులు, మురళీకృష్ణ ఆవిష్కరించారు. ఉప్పల్ భగత్ శిల్పారామం పార్క్ లో ఆదివారం నాడు ఈ పోస్టర్ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా డా.వరద రాజులు, మురళీకృష్ణ లు మాట్లాడుతూ మారథాన్ లో పరుగెత్తండి, ఆరోగ్యంగా జీవించండి యునిసెంట్ స్కూల్, వనస్థలి హిల్స్, నాగోల్ నుడి 5%ని, 10ని, 16ని, 21ని% (అన్‌బైమ్డ్ రన్) హాఫ్ మారథాన్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఉప్పల్,నాగోల్, రామంతపూర్ పట్టణ పరిసర ప్రాంతాల యువతి యువకులు ఆన్లైన్ లింక్ ద్వారా పేరు రిజిస్టర్ చేసుకుని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం ఒక పండుగ వాతావరణం లో నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎల్ బి నగర్ రన్నర్స్ గ్రూప్ మెంటార్స్ వెంకట్ అంకం,గిరి కొలనుపాక,సుందర్ నగేష్ కామపంతుల,తాటికొండ ఆంజనేయులు, మోహన్,చిరంజీవి, సాంబశివ, ప్రశాంత్, శ్రీనివాస గట్టు, ప్రభాత్, విజేగీష,సునీత, ఉదయ్ ఆనంద్ రామన్. జగదీశ్వరి, నరసింహారావు, వినోద, రాజేష్ రెడ్డి, భవాని, నీలిమ, యాదగిరి, నరేష్, తనియా.శ్రీనివాస్ పొన్న, నాంపల్లి అనిల్ కుమార్, డాక్టర్ ప్రసాద్, ఎల్బీనగర్ రన్నర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆస్ట్రేలియా క్రికెట్ స్టేడియం లో సీఎం రేవంత్ రెడ్డి, పీఎస్ఆర్ ఫ్లెక్సీ



**లక్షెటిపేట (మన వార్త రిపోర్టర్ మధు చారి)**ఆస్ట్రేలియాలో జరుగుతున్న టెస్ట్ క్రికెట్ టోర్నమెంట్లలో స్టేడియంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావుపై ఉన్న అభిమానంతో మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షులు చింత అశోక్ కుమార్ లక్షెట్టిపేట మున్సిపాలిటీ 14 వార్డ్ కౌన్సిలర్ చింత సువర్ణ, అశోక్ అభిమానంతో ఫ్లెక్సీలు ప్రదర్శించారు. చరవాణి ద్వారా అశోక్ ను సంప్రదించగా తాము వెకేషన్ కు ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లామని, అక్కడ జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్లో తాము కూడా వీక్షిస్తున్నామని, తమ అభిమాన నేత ప్రేమ్ సాగర్ రావు, ముఖ్యమంత్రి ఫ్లెక్సీలు ఏర్పాటు చేశామన్నారు.

## భవన నిర్మాణ సెంట్రింగ్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక



**– సెంట్రింగ్ యూనియన్ అధ్యక్షుడిగా యాట మహేందర్..**

**తెలంగాణ స్టేట్ ఇంచార్జి, భాస్కర్ చారి, డిసెంబర్ 1, మనవార్త.**

జనగామ జిల్లా, బచ్చన్నపేట మండల భవన నిర్మాణ సెంట్రింగ్ యూనియన్ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడిగా యాట మహేందర్, ఉపాధ్యక్షులుగా ఎద్దు రవీందర్, ప్రధాన కార్యదర్శిగా కుర్రం సాగర్ సహాయ కార్యదర్శిగా జంజాల ఉపేందర్, కోశాధికారిగా పిట్టల నవీన్, ఆర్గనైజర్ గా దేవి కరుణాకర్లను యూనియన్ సభ్యులు ఎన్నుకున్నారు. సభ్యులందరూ అధ్యక్షుడిని, ఉపాధ్యక్షుడిని శాలువలతో సన్మానించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు యాట మహేందర్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో అధ్యక్షుడుగా ఎన్నుకున్న సభ్యులకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెంట్రింగ్ వర్కర్ల సమస్యలు పరిష్కరిస్తానన్నారు. భవన నిర్మాణ సెంట్రింగ్ యూనియన్ సంఘం నూతనంగా ఏర్పడ్డ కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలుపుతూ  అందరూ కలిసికట్టుగా ఉండి సంఘాన్ని బలోపేతం చేసుకోవడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని సంఘంలోని సమస్యలు పరిష్కరించడానికి అందరం ఒకతాటిపై ఉండాలని ఆయన అన్నారు.

## గంజాయి అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్



**ఉప్పల్, డిసెంబర్ 1, మన వార్త**

డీపీఈఓ మల్కాజిగిరి  సూచనల మేరకు ఏ ఈ యస్ మల్కాజ్గిరి పర్యవేక్షణలో భాగంగా శనివారం రాత్రి  యస్ ఎచ్ ఓ ఉప్పల్ సిబ్బందితో కలిసి గంజాయి అమ్ముతున్నారని సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించగా  చర్లపల్లి కి చెందిన ఆనంద్ నహక్ అనే వ్యక్తి  గంజాయితో పట్టుబడ్డాడు. అతని  అదుపులోకి తీసుకోని భారీ మొత్తంలో గంజాయి స్వాధీనం చేసుకున్నారు. అతని విచారించగా  ఒరిస్సా బార్డర్లో నుంచి అక్రమంగా గంజాయి  తీసుక వచ్చి హైదారాబాద్లోని ఉప్పల్, మల్లాపూర్ లో విక్రయానికి సిద్ధంగా ఉన్న 1280 కిలో గ్రాముల గంజాయిని , బజాజ్ సీటీ 110 ద్విచక్రవనాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడం జరిగింది. ఈ తనిఖీ లలో పాల్గొన్న అధికారులు  బి. ఓంకార్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్, శ్రీనివాసులు, ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్,పి. నరేష్ రెడ్డి ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్, ఉప్పల్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ములుగు ఎన్‌కౌంటర్‌పై పలు అనుమానాలు

## పౌర హక్కుల సంఘం సంచలన వ్యాఖ్యలు




**మన వార్త** తెలంగాణలో మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఏటూరు నాగారం మండలం ఏజెన్సీ అడవుల్లో ఇవాళ(ఆదివారం) ఉదయం భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఎదురుకాల్పుల్లో ఏడుగురు మావోలు మృతిచెందారు. చల్పాక అటవీ ప్రాంతంలో గ్రేహౌండ్స్ బలగాలు, మావోయిస్టుల మధ్య భీకర కాల్పులు జరిగాయి. ఎదురు కాల్పుల్లో ఇల్లందు– నర్సంపేట ఏరియా కార్యదర్శి భద్రు సహా కీలక నేతలు మృతిచెందారు. ఘటనా స్థలంలో భారీగా ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. రెండు ఏకే–47 రైఫిల్స్‌తోపాటు మరికొన్ని పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులపై పౌరహక్కుల సంఘం ఆగ్రహం. చెల్పాక ఎన్‌కౌంటర్‌పై పోలీసులు, రేవంత్ ప్రభుత్వంపై తెలంగాణ రాష్ట్ర పౌరహక్కుల సంఘం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. చెల్పాక ఎన్‌కౌంటర్ బూటకమని ఆరోపించింది. కోవర్టుల ద్వారా అన్నంలో విషం కలిపి స్పృహకోల్పోయిన తర్వాత పోలీసులు ఎన్ కౌంటర్ చేశారని అన్నారు. తలపై కాల్చిన గాయాలు తప్పితే ఎక్కడా గాయాలు లేవు అని అన్నారు. నిపుణులైన వైద్య బృందంతో పోస్టు మార్టం నిర్వహించాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి అధికారం చేపట్టిన 12నెలల్లో 16మంది మావోయిస్టులు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ కౌంటర్‌పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని తెలంగాణ పౌరహక్కుల సంఘం డిమాండ్ చేసింది. ములుగు ఎస్పీ శబరిష్ కీలక వ్యాఖ్యలు. ఎన్ కౌంటర్‌పై ములుగు ఎస్పీ శబరిష్ కీలక వ్యాఖ్యలు చేశారు. వారం క్రితం వాజేడులో ఇద్దరు అమాయకులను మావోయిస్టులు చంపారని అన్నారు. ఇలాంటి ఘటనలు అరికట్టడానికి జిల్లా వ్యాప్తంగా పెట్రోలింగ్ పెంచామని చెప్పారు. ఈరోజు ఉదయం 6 :20 గంటలకు పెట్రోలింగ్ టీమ్‌కు 10 నుంచి 15 మంది మావోయిస్టులు తారసపడ్డారని తెలిపారు. పోలీసులను చూసి కాల్పులు జరిపారన్నారు. లొంగిపోవాలని పలుసార్లు హెచ్చరించినా మావోయిస్టులు కాల్పులు ఆపలేదని చెప్పారు. ఆత్మరక్షణ కోసం పోలీసులు కాల్పులు జరపాల్సి వచ్చిందని తెలిపారు. కాల్పుల తర్వాత సెర్చ్ చేయగా ఏడుగురు చనిపోయినట్లు గుర్తించామని అన్నారు. మరికొందరు తప్పించుకున్నారన్నారు. వారికోసం గాలింపు కొనసాగుతోందని చెప్పారు. మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవాలని ములుగు ఎస్పీ శబరిష్ కీ సూచించారు.

## మాల సింహగర్జన సభకు విచ్చేసిన ప్రతి మాల సభ్యులకి ధన్యవాదాలు తెలిపిన నాయకులు



**–మాల మహానాడు పట్టణ అధ్యక్షుడు మాలెం మధు...**

**–ఎంప్లాయిన్ పెద్దపల్లి అసోసియేషన్ టీం సభ్యులు డానియల్ మిత్ర బృందం...**

**రామగుండం, డిసెంబర్1 (మనవార్త )**

రామగుండం నియోజకవర్గం నుంచి హలో మాల చలో హైదరాబాద్ మాల సింహగర్జన సభకు విచ్చేసిన ప్రతి మాల కుటుంబ సభ్యులకి ధన్యవాదాలు తెలియజేసిన మాల ఎంప్లాయిస్ పెద్దపల్లి అసోసియేషన్ టీం సభ్యులు డానియల్ మిత్ర బృందం ,మరియు మాల మహానాడు పట్టణ అధ్యక్షుడు మాలెం మధు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాలెం మధు మాట్లాడుతూ ఏ బి సి డి ఎస్ సి వర్గీకరణకు వ్యతిరేకంగా సభకు లక్షలాదిమంది స్వచ్ఛందంగా వచ్చి వారి మద్దతును తెలియజేయడం జరిగింది అని అన్నారు. భారత రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఆగస్టు ఒకటో తారీఖున వెలువడిన తీర్పుకు వ్యతిరేకంగా ఇంత మంది మాల జాతి సభ్యులు పాల్గొనడం బిజెపి తొందరపాటు నిర్ణయాలకు  ఇది చెంపపెట్టు అని మాలెం మధు అన్నారు. ఈ కార్యక్రమంలో దేనియల్,దొంత శ్రీనివాస్,గడ్డం శేఖర్,కారం వినయ్,పులి మహేష్,భీమ్సేన్,బొమ్మక వెంకటేశ్వర్లు,కొండ కుమార్,నరేష్,తదితరులు పాల్గొన్నారు.

## దుండిగల్ మున్సిపల్ లో కబ్జాల వేట...




**దుండిగల్, డిసెంబర్1(మన వార్త ప్రతినిధి రాజు)**

దుండిగల్ మున్సిపల్ పరిధిలో కబ్జాలు అక్రమ నిర్మాణాలు మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతున్నాయి. కబ్జాలను ఆక్రమాలను నియంత్రించే ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన అధికారులు అందుకు భిన్నంగా వ్యవహరిస్తుండడంతో అధికారులపై సర్వత్ర విమర్శలు గొప్పమంటున్నాయి. దుండిగల్ మున్సిపల్ పరిధిలోని సర్వే నంబర్ 214లో గత కొంతకాలంగా కబ్జాలు అక్రమ నిర్మాణాలు జోరుగా కొనసాగుతున్న అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. 214లో కబ్జారాయుళ్ల బెడద విపరీతంగా పెరిగిపోయాయి నకిలీ పత్రాలు సృష్టించి 59 జీవో అని చెప్పుకుంటూ నిర్మాణాలు కొనసాగిస్తున్నారు. సామాన్య ప్రజలకు అంటగట్టి లక్షల రూపాయలు దండుకుంటున్న సందర్భాలు ఎన్నో. కబ్జారాయుళ్ల చేస్తున్న కబ్జాలకు హద్దు,పద్దు లేకుండా పోతున్నాయని స్థానికులు ఆల్దన వ్యక్తం చేస్తున్నారు. వీరి బారి నుండి సామాన్య ప్రజలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారుల పైన ఉందన్నారు స్థానికులు.  ఇకమీదటైనా అధికారులు స్పందించి కబ్జారాయుల్ల పైన పీడియాట్ కేసు పెట్టాలని ప్రజలు కోరుతున్నారు. అధికారులు ఏం చేస్తారో చూడాలి మరి.

## మాస్ స్టెప్పులతో ఇరగదీసిన పుష్పరాజ్, శ్రీవల్లి

## పీలింగ్స్ ఫుల్ సాంగ్ అదిరింది



**మన వార్త** ఇప్పుడు ఎక్కడ చూసిన పుష్ప 2 మేనియా కనిపిస్తుంది. డైరెక్టర్ సుకుమార్ రూపొందించిన ఈ మాస్ యాక్షన్ థ్రిల్లర్ డ్రామాపై భారీ హైప్ నెలకొంది. గతంలో పుష్ప ది రైజ్ తో బాక్సాఫీస్ షేక్ చేసిన పుష్పరాజ్...ఇప్పుడు మరోసారి పాన్ ఇండియాను ఏలేందుకు రెడీ అయ్యాడు. ఇందులో అల్లు అర్జున్, రష్మిక మందన్నా జోడి మళ్లీ ప్రేక్షకులను ఆకట్టుకునేందుకు రెడీ అయ్యింది. డిసెంబర్ 5న ఈ ను తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, కన్నడ భాషలలో వరల్డ్ వైడ్ రిలీజ్ చేయనున్నారు. మరో మూడు రోజుల్లో ఈ విడుదల కానుండడంతో ప్రమోషన్స్ వేగం పెంచారు మేకర్స్. కొన్ని రోజులుగా ఈ మూవీ ప్రచార కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి. ఇక మరోవైపు ఈ చిత్రం నుంచి వరుస అప్డేట్స్ రివీల్ చేస్తున్నారు మేకర్స్. ఇప్పటివరకు రిలీజ్ అయిన అన్ని సాంగ్స్ మంచి రెస్పాన్స్ అందుకున్నాయి. ఇటీవలే కొద్ది రోజుల క్రితం పీలింగ్స్ అనే సరికొత్త సాంగ్ ప్రోమో రిలీజ్ చేసింది చిత్రయూనిట్. అయితే ఆ సాంగ్ ప్రోమో మలయాళంలో ఉండడంతో ప్రేక్షకులలో ఆ పాట మరింత క్యూరియాసిటీ నెలకొంది. ఇక తాజాగా ఈ సాంగ్ ఫుల్ వీడియోను రిలీజ్ చేశారు మేకర్స్. అందులో మొదట లిరిక్స్ మలయాళంలో ఉండగా.. ఆ తర్వాత తెలుగులోనే సాంగ్ కంటిన్యూ అయ్యింది. ఈ పాటకు దేవి శ్రీ ప్రసాద్ అందించిన మాస్ మ్యూజిక్ అదిరిపోయింది. అలాగే చంద్రబోస్ లిరిక్స్ అందించగా.. శంకర్ బాబు కందుకూరి, లక్ష్మీ దాస ఆలపించారు. ఈ పాటలో అల్లు అర్జున్, రష్మిక మందన్నా వేసిన మాస్ స్టెప్స్ అదిరిపోయాయి. ఇదిలా ఉంటే.. ఈ చిత్రంలో ఫహద్ ఫాజిల్, జగపతి బాబు, సునీల్, అనసూయ, రావు రమేష్ కీలకపాత్రలు పోషించారు. అలాగే యంగ్ హీరోయిన్ శ్రీలీల స్పెషల్ సాంగ్ చేసింది.